కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 16, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు







## కరీంనగర్‌లో
# పాస్ పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

### సామాన్యులకు చేరువలో పాస్ పోర్టు సేవలు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఒకప్పుడు పాస్ పోర్ట్ పొందాలంటే నెలల సమయం పట్టేది,బ్రోకర్లకు పెసలు ఇవ్వాల్సి వచ్చేది ఇప్పుడు ఆ సమస్య లేదనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణలో 5 పాస్ పోర్టు సేవా కేంద్రాలుంటే అందులో కరీంనగర్ ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 2014లో కరీంనగర్ పాస్ పోర్టు సేవా కేంద్రం నుండి సేవలు ప్రారంభమైనట్లు తెలిపారు.పెరుగుతున్న డిమాండ్,అవసరాలను ద్రుష్టిలో పెట్టుకుని 2022లో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రంగా అభివృద్ధి చేసుకున్నమని వివరించారు.ఆదివారం వరకు ఉన్న భవనంలో కొన్ని ఇబ్బందులు ఉండేవన్నారు.పరిమితమైన సౌకర్యాలు మాత్రమే ఉండేవన్నారు.

2లో



రేవంత్ రెడ్డి అసమర్థ ప్రభుత్వం..

## మాటలకు, చేతలకు
# పొంతన లేదు..

### తొమ్మిది వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వక.. విద్యార్థి లోకాన్ని బలిపీటం ఎక్కించింది..

మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: నాటి ఉమ్మడి రాష్ట్రంలో, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 25 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు చూసాను కానీ, ప్రజా స్వామ్యం ముసుగులో ఇంత బాధ్య త రాహిత్యం గల ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, ప్రభుత్వ మాటలకు, చేతలకు ఎలాంటి పొంతన లేదని, రెండు సంవత్సరాలుగా విద్యార్థి లోకానికి ఒక్క రూపాయి కూడా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకుండా ప్రతిపక్షాలను అదరగొట్టి బ్రతుకుతూ, ఓవర్ లాపింగ్ టెక్నిక్‌తో ప్రభుత్వాన్ని నెట్టుకోస్తున్నా రని, ప్రభుత్వ డొల్లతనం రాష్ట్ర ప్రజల ముందు బట్టబ యలు అయిందని, చివరకు విద్యార్థి లోకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బలిపీట మెక్కించిందని, రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సోమవారం హుజురాబాద్‌లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

## ఎస్ఐఆర్ నిర్వహణకు
# అధికారులు సన్నద్ధంగా ఉండాలి

3లో

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సహా దేవ్ సోరెన్





# ఎన్‌కౌంటర్

### మరో ఇద్దరు టాప్ కమాండర్ల హతం..
### మూడు ఎకె 47లు, మందు గుండు సామాగ్రి స్వాధీనం..

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలో అంతర్గత భద్రతకు విప్లవ పార్టీల వల్ల ముప్పు వాటిల్లుతున్నదని, ఇది అభివృద్ధికి ఆటంకంగా మారిందని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్ పేరుతో తలపెట్టిన మావోయిస్టుల ఏరివేత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అనుకున్నంత పని నిత్యం దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో, ఎక్కడో ఒక చోట ఎన్‌కౌంటర్‌ల పరంపర కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగానే సోమవారం ఉదయం జార్ఖండ్ రాష్ట్రంలోని అజారిబాగ్ జిల్లా గోర్హర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతిత్రి దండకారణ్యంలో కోబ్రా స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు పక్కా సమాచారంతోనే ఆ ప్రాంతంలో కుంబింగ్ నిర్వహిస్తుండగా, మావోయిస్టులు తారాస పడడంతో ఇరువర్గాల మధ్య జరిగిన హోరాహోరు ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ సోరేన్ మృతి చెందినట్లు ఆయనపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ సోరెన్ ఎన్‌కౌంటర్..

## మరో ఇద్దరు టాప్ కమాండర్ల హతం.. మూడు ఎకె 47లు, మందు గుండు సామాగ్రి స్వాదీనం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలో అంతర్గత భద్రతకు విప్లవ పార్టీల వల్ల ముప్పు వాటిల్లుతున్నదని, ఇది అభివృద్ధికి ఆటంకంగా మారిందని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్ పేరుతో తలపెట్టిన మావోయిస్టుల ఏరివేత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అనుకున్నంత పని నిత్యం దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో, ఎక్కడో ఒక చోట ఎన్‌కౌంటర్‌ల పరంపర కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగానే సోమవారం ఉదయం జార్ఖండ్ రాష్ట్రంలోని అజారిబాగ్ జిల్లా గోర్హర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతిత్రి దండకారణ్యంలో కోబ్రా స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు పక్కా సమాచారంతోనే ఆ ప్రాంతంలో కుంబింగ్ నిర్వహిస్తుండగా, మావోయిస్టులు తారాస పడడంతో ఇరువర్గాల మధ్య జరిగిన హోరాహోరు ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ సోరేన్ మృతి చెందినట్లు ఆయనపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. మరో ఇద్దరు టాప్ మావోయిస్టు సీనియర్ కమాండర్లు హతమైనట్లు ఆ జిల్లా ఎస్పి హర్విందర్ సింగ్ మీడియాకు వెల్లడించారు. కాల్పులు జరిగిన అనంతరం దట్టమైన అటవి ప్రాంతంలోని సంఘటన స్థలంలో మూడు ఎకె 47 రైఫిళ్లు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఆ అభయారణ్య ప్రాంతం ఇంక కోబ్రా బలగాల చేతుల్లోనే కుంబింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గడిచిన నెల రోజుల కాలంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో కేంద్ర కమిటీ నాయకులు పలువురు మృతి చెందగా, అప్పటికే కోలుకోలేని దెబ్బతో సతమతమవుతున్న మావోయిస్టు పార్టీ జార్ఖండ్‌లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌తో మరింత చావుదెబ్బ తీసినట్లయింది.

మరో ఇద్దరు టాప్ కమాండర్లు రఘునాథ్ హెంబరం అలియాస్ చెంచల్ దండకారణ్య స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడని, మరో జోనల్ కమిటీ సభ్యుడు విర్సన్ గంజల్ అలియాస్ రాం కిలేవాన్‌లపై ఒకరిక్కరిపై 50లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ యేడు జూలై మాసంలో జార్ఖండ్ దండకారణ్యంలో కోబ్రా స్పెషల్ పార్టీ భద్రత బలగాలు కగార్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, అందులో ఒక జవాన్‌ను కిడ్నాప్ చేసి, హతమార్చిన సంఘటనలో కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ పేరు బయటకు వచ్చినట్లు పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. చాలా కాలంగా మావోయిస్టు బలగాలు సహదేవ్ సోరెన్ ఆధ్వర్యంలో జార్ఖండ్ ప్రాంతంలో ఎదో పెద్ద ఆపరేషన్‌కు ప్లాన్ చేస్తున్నట్లు పక్కా సమాచారం పోలీస్ వర్గాలకు అందినట్లు ఎస్పి హర్విందర్ సింగ్ మీడియాకు తెలిపారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టుల కిట్ బ్యాగులు, మందుగుండు సామాగ్రి, ఇతర ఎలక్ట్రానిక్ పరకరాలు పోలీసులు ప్రదర్శించారు. ఈ సంఘటనతో జార్ఖండ్ రాష్ట్రంలో తీవ్ర భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

### అన్నంత పనిచేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా..

దేశంలో ఎక్కడ కూడా అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా దేశం నలుదిక్కుల అభివృద్ధి జరిగేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధివిధానాలలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీస్ ఉన్నతాధికారులతో పలుమార్లు జరిపిన చర్చలలో 2026 మార్చి 31కల్ల మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో పికిలించివేయాలని, అందరు సమన్వయంతో పనిచేయాలని పలుమార్లు చెప్పిన ఆ మాటలకు రెండు సంవత్సరాల కాలంలో 50సంవత్సరాలుగా



దండకారణ్యంలో వట వృక్షంలా ఎదిగిపోయిన మావోయిస్టు పార్టీని భద్రత బలగాలు అభయారణ్యాన్ని కగార్ అపరేషన్‌లో భాగంగా అనువనువు జల్లెడ పడుతూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్న మాటలను నిజం చేస్తూ, ఇప్పటికి వందలాది మంది మావోయిస్టులను అందులో 200మంది అగ్రనేతలను అంతమొందించడంలో మావోయిస్టు పార్టీ ఆయా రాష్ట్రాల పరిధిలో, అటు మైదాన ప్రాంతంలో కనుమరుగుకాగా, కర్రెగుట్టలాంటి దండకారణ్యంలో భద్రత బలగాల డేఘూ కండ్ల నిఘా వ్యవస్థకు అనుకున్న లక్ష్యంగా అగ్రనేతలపై గురిపెట్టి పిట్లల్లా నేలరాలిపోతుండడంతో, ఆ పార్టీ అంతర్గత వ్యవస్థ సమాచార లోపంతో చత్తీస్‌ఘడ్, బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చెట్టుకొకరు, పుట్టకొకరుగా చిన్ని భిన్నంగా మారిపోయారు. 2026 మార్చి 31ని దృష్టిలో పెట్టుకుని దేశంలోని మావోయిస్టు పార్టీ కేంద్ర కమటీ నాయకులను ఆయా రాష్ట్రాల ప్రధాన నాయకులను భద్రత బలగాలు మరి మరి గురిపెట్టి ఎన్‌కౌంటర్‌లలో ఏరిపారేస్తుంటే కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు, ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదిఎమైనప్పటికి కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకులు పలుచోట్ల అనేక కారణాలతో లొంగిపోవడాలు, కిందస్థాయి క్యాడర్‌లో మనోధైర్యం తగ్గి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వందల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతుండడంతో విప్లవ గ్రూప్‌ల మనుగడ రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో.. ? నన్న ఆలోచనలతో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, కవులు, కళకారులు, కార్మికులు, కర్షకులు, రాజకీయ విశ్లేషకులు, సామ్రాజ్యవాదులు నిత్యం ఆలోచనలతో మునిగితేలుతున్నారు.



# కరీంనగర్‌లో పాస్ పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

## సామాన్యులకు చేరువలో పాస్ పోర్టు సేవలు

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఒకప్పుడు పాస్ పోర్ట్ పొందాలంటే నెలల సమయం పట్టేది,బ్రోకర్లకు పెసలు ఇవ్వాల్సి వచ్చేది ఇప్పుడు ఆ సమస్య లేదనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణలో 5 పాస్ పోర్టు సేవా కేంద్రాలుంటే అందులో కరీంనగర్ ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 2014లో కరీంనగర్ పాస్ పోర్టు సేవా కేంద్రం నుండి సేవలు ప్రారంభమైనట్లు తెలిపారు.పెరుగుతున్న డిమాండ్,అవసరాలను ద్రుష్టిలో పెట్టుకుని 2022లో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రంగా అభివృద్ధి చేసుకున్నమని వివరించారు.ఆదివారం వరకు ఉన్న భవనంలో కొన్ని ఇబ్బందులు ఉండేవన్నారు.పరిమితమైన సౌకర్యాలు మాత్రమే ఉండేవన్నారు.పాస్ పోర్టు సేవలకోసం వచ్చే ప్రజలు కొంత ఇబ్బందిగా ఫీలయ్యేవారు,వాటిని ద్రుష్టిలో ఉంచుకుని ఇప్పుడు 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కరీంనగర్ ఫార్ఛ్యూన్ మాల్‌లో పాస్ పోర్టు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఇకపై ప్రజలకు,ఇక్కడి స్టాఫ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.కొత్త భవనంలో విస్తారమైన వెయిటింగ్ హాలు ఉందన్నారు.చిన్నపిల్లల సంరక్షణ గది,పార్కింగ్ సౌకర్యం,వీల్‌చైర్ వంటి అనేక సౌకర్యాలు ఉన్నయన్నారు.కరీంనగర్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఇప్పటికే ప్రతిరోజు సగటున 230 శ్లాట్లను నిర్వహిస్తోందన్నారు. ఈ సంఖ్యను 500 కు పెంచేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కొత్త భవనం ద్వారా మరింత సామర్థ్యంతో పని చేసి, విద్య, ఉపాధి, వ్యాపారం లేదా వ్యక్తిగత కారణాల కోసం విదేశాలకు వెళ్లదలచిన యువతకు, వృత్తి, వ్యాపారుల



ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించే అవకాశం ఏర్పడిందన్నారు. కరీంనగర్ మధ్యలో ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలకు ఇక్కడికి చేరుకోవడం సులభం అవుతుందన్నారు. భవిష్యత్తులో పాస్‌పోర్ట్ సేవల ప్రధాన కేంద్రంగా కరీంనగర్ మారే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే పర్మినెంట్ బిల్డింగ్ కట్టించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.తెలంగాణ రీజనల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజను ఆయన అభినందించారు.అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూపాస్ పోర్ట్ సేవ కేంద్రం అప్రెడేషన్ చేయడం సంతోషకరమన్నారు.కరీంనగర్ పాస్ పోర్ట్ కేంద్రం రాష్ట్రంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఇప్పుడున్న 250 స్లాట్స్ ను,500 స్లాట్స్ చేయాలని బండి సంజయ్ కి విజ్ఞప్తి చేశానన్నారు. గతంలోసికింద్రాబాద్ పాస్ పోర్ట్ కి వెళ్తే ఉదయం 4 కి వెళ్ళి లైన్ లో నిలబడాల్సి వచ్చేదన్నారు.రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయంతో త్వరగా పాస్ పోర్ట్ పని పూర్తి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ రీజనల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి అసమర్ధ ప్రభుత్వం.. మాటలకు, చేతనకు పొంతన లేదు..

## తొమ్మిది వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వక.. విద్యార్థి లోకాన్ని బలిపీటం ఎక్కించింది.. మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** నాటి ఉమ్మడి రాష్ట్రంలో, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 25సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు చూసాను కానీ, ప్రజాస్వామ్యం ముసుగులో ఇంత బాధ్యత రాహిత్యం గల ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, ప్రభుత్వ మాటలకు, చేతలకు ఎలాంటి పొంతన లేదని, రెండు సంవత్సరాలుగా విద్యార్థి లోకానికి ఒక్క రూపాయి కూడా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకుండా ప్రతిపక్షాలను అదరగొట్టి బ్రతుకుతూ, ఓవర్ లాపింగ్ టెక్నిక్‌తో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నారని, ప్రభుత్వ డొల్లతనం రాష్ట్ర ప్రజల ముందు బట్టబయలు అయిందని, చివరకు విద్యార్థి లోకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బలిపీటమెక్కించిందని, రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సోమవారం హుజురాబాద్‌లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థుల పరిస్థితి కొండ నాలుకకు మందు వేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయినట్లు ఉందని, విద్యార్థుల మేదాశక్తిని ప్రభుత్వం నిర్వీర్యం చేయడం సబబు కాదని ఈటల హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్, గురకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణమని, కనీస విద్యార్థులకు డైట్ చార్జీలు చెల్లించడం లేదని ఈటల రాజేందర్ తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ఎన్ని లక్షల ఎకరాలలో రైతులు, కౌలు రైతులు ఎన్ని లక్షల ఎకరాలలో ఏ ఏ పంటలు వేస్తున్నారు..? ఏ పంటకు ఎంత డిఎపి, ఎంత యూరియా అవసరం ఉంటుందని అంచనాలు వేయడంలో విఫలమై ముందు చూపులేని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్, డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్‌మెంట్ మసగబారిపోయిందన్నారు. సంవత్సరానికి దాదాపు మూడు వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్‌మెంట్ విద్యార్థులకు ఖర్చు అవుతుందని, ఎస్సి, ఎస్టి విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లిస్తున్నాయని అవి సకాలంలో అందుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా పీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు మాత్రం చెల్లించడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిదివేల కోట్ల ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం ఇంత వరకు రూపాయి విడుదల చేయాలేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు రైతులు, రైతుకూలీల విద్యార్థులు ఫీజు రియంబర్స్‌మెంట్‌తో ఉన్నత చదువులు చదువుకుంటారని వారు అశపడితే రెండు సంవత్సరాల తర్వాత తీర సమయానికి ఫీజులు కట్టాలనే పిడుగులాంటి వార్త తల్లిదండ్రుల మనోధైర్యాన్ని దెబ్బతీసిందన్నారు. ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్ల ఉన్నత చదువులు, విదేశాలకు చదువాలుకునే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్‌లలో డైట్ చార్జీలు గత ఆరు నెలలుగా ప్రభుత్వం ఇవ్వడం లేదని, దీని వల్ల హాస్టల్‌లలో నాసిరకం సరుకులతో విద్యార్థులకు భోజనాలు పెడుతుండడంతో వారు అస్వస్థతకు గురవుతున్నారని ఎంపి ఈటల రాజేందర్ తీవ్రంగా ఆరోపించారు. ప్రైవేట్ విద్యారంగంలో ఫీజులు పెరిగాయని, రిసిడెన్షియల్ స్కూల్‌లో వేస్తే.. తల్లిదండ్రులకు ఆర్థిక భారం తడిసి మోపడై వారి కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని ఒక్కటి కూడా నేరవేర్చలేదని, చదువకునే విధ్యార్థులకు 5లక్షల రూపాయల కార్డు ఇస్తామ న్నారు. బిసి విద్యార్థులకు మొత్తం ఫీజు రియంబర్స్‌మెంట్ ఇస్తామన్నారు. అంత పచ్చి అబద్దంగానే మిగిలిపోయాయని, ఇలాంటి వాగ్దానాల ప్రభుత్వాలు ఎన్నటికైన కాలగర్భంలో కలిసిపోతాయని ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. ప్రభుత్వ ఆనాలోచిత విధానాల వల్ల కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు దాపరించాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై తక్షణమే స్పందించాలని, వెంటనే రాష్ట్రంలో రైతాంగానికి ఏర్పడిన యూరియా కొరతను తక్షణమే అందజేయాలని, ఇప్పటికైన ప్రభుత్వం ముందు చూపుతో పర్యవేక్షణ జరపాలన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు రైతులకు ఇస్తానన్న 500రూపాయల బోనస్ తక్షణమే చెల్లించాలని విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. ఈ సమావేశం లో ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, మాజీ జెడ్పీటిసి శ్రీరాం శ్యాం, గౌతంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, ప్రముఖ న్యాయవాది బండి కళాదర్, బిజెపి సీనియర్ నాయకులు కంకణాల సురేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కర్ణాకర్, సురేందర్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి సుమన్, రత్నాకర్‌లతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# భూ పోరాటాల యోధుడు మాజీ ఎమ్మెల్యే..

ప్రభాతవార్త కొనరావుపేట

భూపోరాటల రజాకార్లతో పోరాడిన యోధుడు మాజీ ఎమ్మెల్యే కర్రోళ్ల నర్సయ్య అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్. అన్నారు సోమవారం మండలంలోని మల్కాపేట గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 10 నుండి 17 వరకు సీపీఐ(ఎం) కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ సాయుధ పోరాట వీరులు కర్రోల నరసయ్య చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని మల్కాపేట గ్రామంలో వీరుడు కర్రోల్ల నర్సయ్య చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ నిజాం పాలనలో గ్రామాల్లో పటేల్, పట్వారి, దొరలు, భూస్వాములు నానా బాధలు పెడుతుంటే వారి వెట్టిచాకిరి, బానిసత్వం అధికంగా ఉండేదని, నిజాం పాలన విముక్తి కోసం దొడ్డి కొమురయ్య, బందగి బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐలమ్మ, అమృతలాల్ శుక్లా, కొమురం భీం, ఎందరో పోరాటాలు నడిపారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల ప్రాంతంలో రైతాంగ సాయుధ పోరాటం సాగిందని, ఎందరో అమరవీరులు పోరాడి ప్రాణాలర్పించారు. వారి అమూల్యమైన జీవితాలను త్యాగం చేసి స్వాతంత్రం సంపాదించారన్నారు. మహనీయులలో రైతాంగ సాయుధ పోరాట వీరుడు మాజీ ఎమ్మెల్యే కర్రోళ్ల నరసయ్య అని, ఉమ్మడి సిరిసిల్ల నియోజకవర్గాల్లో రిజర్వ్డ్ నేరెళ్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పని చేశారని, నిరుపేద కుటుంబంలో పుట్టి ఎమ్మెల్యే అయినా చాలా దీనమైన జీవితాన్ని గడిపారన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల మాట్లాడుతూ.. రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎంతోమంది వీరులు పోరాటాలు చేశారన్నారు. పేద ప్రజలకు భూమి దక్కాలని రజాకార్లకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నడిపారని, రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎమ్మెల్యే కర్రోల్ల నరసయ్య ఎమ్మెల్యేగా పనిచేసిన కూడా వారి కుటుంబ సభ్యులు సామాన్య జీవితాన్ని గడిపారని,నేటి రాజకీయ నాయకుల పరిస్థితులు గుర్తు చేసుకుంటే సర్పంచులు, ఎంపీటీసీలు జెడ్పిటిసి,లు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎక్కువమంది కార్లు బిల్డింగులు ఉండి కోట్లు కూడగట్టుకుంటున్నరని అన్నారు. కానీ నరసయ్య ఎమ్మెల్యేగా పనిచేసి నిజాయితీగా నిరాడంబరంగా బతికి ప్రజలకు సేవ చేశారు. కర్రోళ్ల నర్సయ్య1942లో భూమికోసం, భుక్తికోసం, తెలంగాణ విముక్తికోసం బద్దంఎల్లారెడ్డి, అమృతలాల్ శుక్లా ఉపన్యాసాలకు ఉత్తేజితుడై 15యేళ్ల వయస్సులో సాయుధ పోరాటంలో చేరారు. సమాజాన్ని చదివారు. రాజకీయాన్ని ఒంటబట్టించుకున్నారు. ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారన్నారు. వెట్టిచాకిరి, బానిసత్వం, రైతులు, రైతుకూలీల సమస్యలను తెలుసుకున్న నర్సయ్య దొరల వెట్టిచాకిరి విధానానికీ వ్యతిరేకంగా సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయడంలోఅలుపరుగని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సూరం పద్మ, మోనిక, మానస, సౌజన్య, లక్ష్మణ్, మల్లేష్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి వృద్ధుల, వికలాంగుల గోస పట్టదా ?.

ప్రభాత వార్త కోనరావుపేట

రాష్ట్ర ప్రభుత్వానికి వృద్ధుల వికలాంగుల గోస పట్టదా అని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి అన్నారు సోమవారంపెన్షన్ దారులతో తాసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/ మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/ వెంటనే పెన్షన్ పెంచాలనీ ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, బీడీ, గీత కార్మికులకు 4000 వరకు మరియు కండరాల క్షీణత 15000/ పెన్షన్ కొత్త పెన్షన్ విధానాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుని పెన్షన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /నుండి 6000,/మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/ నుండి 4000 /ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని లేనిపక్షంలో వెంటనే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ వాలియా నాయక్, మండల నాయకులు పల్లం లింగయ్య, కర్నాల భూమయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు అంజలి మరియు వృద్ధులు వితంతులు వికలాంగులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పెన్షన్ డబ్బులు పెంచాలి

చందుర్తి సెప్టెంబర్ 15 ప్రభాతవా

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులను రెట్టింపు చేస్తామని చెప్పి నేటికి పెంచకపోవడంతో సోమవారం వికలాంగులు, చేయూత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ల ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భూపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వికలాంగులకు 3000 నుంచి 6000 రూపాయల పెన్షన్, చేయూత పెన్షన్ లబ్ధిదారులకు 2000 నుంచి 4 వేలకు, పూర్తి అంగవైకల్యం కలిగిన వికలాంగులకు 15వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వము ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే పెన్షన్ డబ్బులు పెంచి పెన్షన్ లబ్ధిదారుల ఆదుకోవాలన్నారు, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి అర్జున్, బ్రహ్మచారి, కొమురయ్య, రాములు, చిలుక సత్తవ్వ, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిందీ భాషా దినోత్సవంగం

భీరావుపేట, ప్రభాతవార్త:

హిందీ భాష దినోత్సవం సోమవారం గంభీరావుపేట మండలం దమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హిందీ భాష దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయురాలు జడల విజయ శ్రీని ఘనంగా సన్మానించారు. హిందీ భాష విశిష్టతను వివరిస్తూ విద్యార్థులకు క్విజ్ , చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాదూరు సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమురయ్య, అజ్మీర కవిత, శనిగరం నారాయణ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# ప్రజావాణికి స్పందన కరువు..

## అధికారులు గైర్హాజర్

ప్రభాతవార్త కొనరావుపేట

ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయాల్లో చేపట్టింది కానీ అన్ని శాఖల



అధికారులు రాకపోవడంతో మండలప్రజలు సిరిసిల్ల కలెక్టర్ ఆఫీస్ కి వెళ్తున్నారు కానీ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి అధికారులు రావడంలేదని దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మూడు శాఖల అధికారులు మాత్రమే వచ్చారు మిగతావారు పాల్గొనలేదు దీంతో దరఖాస్తుదారులు అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని దరఖాస్తుదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# నిద్రపోతున్న డ్యూటీ..?

## యూరియా పంపిణీ కార్యక్రమంలో గాడ నిద్రలో కానిస్టేబుల్

చందుర్తి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



యూరియా పంపిణీలో ఎలాంటి గొడవలు జరగకుండా రైతులను క్యూ లైన్ లో ఉంచేందుకు ప్రభుత్వం, అధికారులు యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తుండగా చందుర్తి రైతు వేదికలో సోమవారం సింగిల్ ఆధ్వర్యంలో 440 యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కిషన్ రైతు వేదికలో ఫ్యాన్ కింద కూర్చొని గాఢ నిద్రలోకి జారుకున్నాడు, రైతు వేదిక ముందు రైతులు క్యూలైన్లో ఉన్నప్పటికీ అదేమీ పట్టనట్టుగా రైతు వేదికలో కుర్చీలో కూర్చుని నిద్రలోకి జారాడు, ఇదే సమయంలో అక్కడికి వెళ్లిన విలేకరులు నిద్రపోతున్న కానిస్టేబుల్ ఫోటోలు తీయడంతో నిద్ర నుండి మేల్కొన్నాడు. యూరియా కోసం ఓవైపు రైతులు ఇబ్బందులు పడుతుండగా కానిస్టేబుల్ నిద్రపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు చర్చించుకున్నారు.



## పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



వికలాంగులు, వృద్ధులు, నేత, గీత, బీడీ కార్మికులకు చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని, నూతనంగా పెన్షన్ కోసం మీ" సేవలో" ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, చేయూత పింఛన్ దార్లతో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు సదుల మనోజ్ కుమార్, వోడ్నాల శ్రీనివాసరావు, చెట్టు పెల్లి ఓం ప్రకాష్, గట్ల సాయి ప్రసాద్, మంగ సాయి నిఖిల్, ఎండి ఇంతియాజ్, ఎం.డి. ఫిరోజ్ బాబా, ఇల్లుటప్ నాగరాజు, మారంపల్లి భూమయ్య, భీమనాతి రామచందర్, సిద్దే సురేష్, గోడికే రాజన్న, ఎండి నసీం, పాటే సారమ్మ, పిట్టల రవిన, వనజ, శిరీష, నేరెళ్ల లక్ష్మి, గుగ్గిళ్ళ గంగాధర్, సాయి చరణ్, రాజిరెడ్డి, లక్ష్మి, నేరెళ్ల సుమలత, టేక రాధ, రాజు, షాహిద్,పాల్గొన్నారు.

## యాత్రాదానం కార్యక్రమంలో దాతలు భాగస్వాములు కావాలి

కోరుట్ల, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎం.డి సజ్జనార్ ప్రారంభించిన "యాత్రా దానం" అనే మహోన్నత కార్యక్రమంలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములు అవ్వాలని కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా దాతల యొక్క ప్రత్యేకమైన పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇంకా ఏదైనా ఆనందదాయకమైన రోజులను ఇతరులకు శాశ్వతంగా గుర్తుండే రోజుగా టీజీఎస్ ఆర్టీసీ యాత్రాదానం కార్యక్రమంతో అనాధలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యవంతమైన భద్రతతో కూడిన ప్రయాణాన్ని అందిస్తున్నటు వంటి మన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కు ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, పెద్ద పెద్ద వ్యాపారస్తులు, ముందుకు వచ్చి యాత్రా దానం కార్యక్రమం కింద బస్సులను బుక్ చేసుకోవాల్సిందిగా కోరారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలని నిరసన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల కళాశాలను నిర్వహించే పరిస్థితి లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని కోరుట్ల రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి కళాశాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ఇటు విద్యార్థులు, అటు కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బకాయిలు చెల్లించి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్‌షిప్‌లో మెరిసిన కోరుట్ల ఒకినావా స్కూల్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కరీంనగర్‌లోని శ్రీ మహాలక్ష్మి గార్డెన్స్‌లో తేదీ 14 సెప్టెంబర్ ఆదివారం నిర్వహించిన దక్షిణ భారత శిటో ర్యూ కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ – 2025 లో మన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ కోరుట్ల అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. కటాస్ విభాగంలోకార్తీక్, నితీష్, శంకర్,మహా శ్రీ, ప్రీతమ్, అనురాగ్, అన్షుల్ కాంస్య పతకాలు, కుమ్మిటె విభాగంశంకర్, వెండి పతకంరూపియ, వృక్ష, సోయాబ్ కాంస్య పతకాలు సాధించారు. ఈ విజేతలకు పతకాలను ఆర్గనైజర్ ఆర్. ప్రసన్న కృష్ణ, తెలంగాణ చీఫ్ కె. వసంత్ కుమార్, ఈ. శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయగా, కోరుట్ల టీమ్ ఈ విజయాలతో చాంపియన్స్ కప్ గెలుచుకుంది. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ అల్లే రమేష్ను శాలువాతో సత్కరించారు.

## ..నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని రూ. 3వేలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలను, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో ఖీజూలీ2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్,అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, మున్సిపల్ సిబ్బంది, జవాన్ రమేష్ పాల్గొన్నారు.

## వరి పొలాల తెగులు నివారణపై రైతులకు సూచనలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కల్వకోట గ్రామంలో వరి పొలాల పరిశీలించి, ఖరీఫ్ సీజన్లో వేసిన వరి పొలాలలో అగ్గి తెగులు, సమయంలో సోకే అవకాశాలు ఎక్కువ ఉన్నందున, రైతులు తప్పకుండా ఆకుల పైన చారలు గమనించి సరియైన మందులు పిచికారి చేసుకొని పంటను రక్షించుకోవాలని వ్యవసాయ అధికారి ఎండి. షాహిద్ అలీ రైతులకు సూచించారు. రైతులు తమ పంటకు అజాక్సిస్ట్రాబిన్ 200 ఎంల్ 200 లీటర్ వాటర్ ఎకరానికి లేదా ట్రై సైక్లోజోల్ 120 జీర్ 200 లీటర్ వాటర్ ఎకరానికి స్ప్రే చేసుకుని పంటను రకంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## పోరుమల్లలో చెట్ల నరికివేత పై కలెక్టర్ కు ఫిర్యాదు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో ఇటీవల చెట్ల నరికివేతపై జగిత్యాల కలెక్టర్ కార్యా లయంలో నిర్వహించే ప్రజా వాణిలో పోరుమల్ల గ్రామానికి చెందిన మాదం మహేష్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల జడ్పీ హెచ్ఎస్ ముందర ఉన్న పంచాయతీరాజ్ శాఖ బీటి రోడ్డు పోరుమల్ల గ్రామం నుంచి జగిత్యాల వెళ్లే రోడ్డు మార్గంలో 20 కి పైగా చెట్లను కోతులు, పాముల బెడద సాకుతో చెట్లను నరికి సొమ్ము చేసుకున్నారు. రోడ్డు వెంబడి ప్రయాణించే, ఐకెపి కేంద్రానికి వచ్చే రైతులకు, వాహనదారులకు, గ్రామ ప్రజలకు నీడ లేకుండా చేస్తున్నారని, ఈ విషయంపై గ్రామ ప్రజలకు తెలియకుండా చెట్లను నరికి వేశారు. పల్లె ప్రకృతి వనం ప్రక్కన ఉన్న చెట్లను అయినా కాపాడాలని, సంఘటనకు కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :** ఎంఐఎం పార్టీ కేవలం ముస్లింలకు సంబంధించిన పార్టీ కాదని, ప్రజలు తమ సమస్యల పరిష్కా రానికి ఎంఐఎం నాయకులను సంప్ర దించాలని, ఎంఐఎం నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు ఎంఏ. రఫీ ఆధ్వర్యంలో ఎంఐఎం నాయకులు ఓవైసీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణ, మండల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎం.ఐ.ఎం పార్టీ కోరుట్ల నాయకులు పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ రఫీ నాయకత్వంలో రాత్రి దినము కృషి చేస్తున్నారని, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎం.ఐ.ఎం నాయకులను కలవాలన్నారు. రాబోయే కాలంలో జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రజల్లోకి వెళ్లి వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని ఆయన ఎం.ఐ.ఎం నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ప్రతి పట్టణ, మండల గ్రామ ఎంఐఎం నాయకులకు ఉంటుందన్నారు. ఈ కోరుట్ల నాయకులు అబ్దుల్ వాజిద్ కార్యదర్శి, మహమ్మద్ నిజాముద్దీన్ కే సురేష్ సహాయ కార్యదర్శి, మహమ్మద్ ముజాహిద్ ఖాన్ కోశాధికారి, మహమ్మద్ సల్మాన్ మొహమ్మద్ సమీర్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రం లో మాజీ జిల్లా పరిషత్ వైస్ చెర్మెన్ వోద్దినేని హరిచరణ్ రావు ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రం లో లయన్స్ క్లబ్ రేకుర్తి హాస్పిటల్ సహకారంతో సోమవారం భీమారం ఇండియన్ పెట్రోల్ బంక్ లో దాదాపు ఉమ్మడి మేడిపల్లి మండలం నుండి 120 మంది కి ఉచిత షుగర్, బీపీ టెస్ట్ లు, కంటి పరీక్ష కూడా చేసి దాదాపు 41 మందిని ఆపరేషన్ కొరకు లయన్స్ క్లబ్ వారి బస్సులో రేకుర్తి హాస్పిటల్ కు పంపిచారు. ట్రస్ట్ చైర్మెన్ హరి చరణ్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో మున్ముందు ప్రజలకు అవసరం అయ్యే సామాజిక కార్యక్రమాలు చేపడతామనన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కోదండరాం, వైస్ ప్రెసిడెంట్ భద్రశము, టెక్నీషియన్ రెకుర్తి ప్రభాకర్, మెట్ పల్లి లయన్స్ క్లబ్ శ్రీనివాస్ రావు, భీమారం తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ, మాజీ ఉప సర్పంచ్ బస్వరాజుల రాజు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, జీర్స్ సంస్థ చైర్మెన్ అంగడి ఆనంద్, సామాజిక సేవకులు చెక్కపల్లి రఘు, బంగారు దీపక్, దామెర పరమేశ్, చెక్కపల్లి సంజీవ్, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ వొద్దినేని పుర్షోత్తం, వోద్దినేని మనోజ్ కుమార్, నరేష్,మరియు పీహెచ్సి బృందం, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ రాజ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా బాధ్యతలు స్వీకరించిన బి. రాజ గౌడ్. ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగులందరం సమన్వయంతో పనిచేసి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ. వకీల్, కలెక్టరేట్ ఏఓ. షాదబ్ హకీమ్, చెలుకల కృష్ణ, కృష్ణ చైతన్య, వరప్రసాద్, టిఎన్జిఓ నాయకులు మహమూద్, సొహెద్ బాబు, రవీందర్, సుగుణాకర్, మధుకర్, ప్రమోద్, మమత, శైలజ, పవిత్ర, నారాయణ, సోహైల్, నాగరాజు, శ్యామ్, ఉద్యోగులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లాలో దారుణం

### వ్యక్తిని హత్య చేసి కాలువలో పడేసిన గుర్తు తెలియని వ్యక్తులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ పొలాస గుల్లపేట బైపాస్ రోడ్డు సమీపన జగిత్యాల పట్టణం సుతారి పేటకు చెందిన ఎండి నయిముద్దీన్ 50 అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని పక్కనే ఉన్న కాలువలో పడేసి వెళ్లారు వివరాలు ఇలా ఉన్నాయి వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ అయిన నయీముద్దీన్ ఆదివారం రాత్రి సమయంలో జగిత్యాల పాత బస్టాండ్ నుంచి ఇద్దరు ప్యాసింజర్లను ఎక్కించుకొని ధర్మపురి వైపు వెళ్లినట్టు సమాచారం కాలువలో మృతదేహం ఉందని స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుని సోదరుడు ఎండి ఇసాఖ్ఉద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

## అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీమద్ అష్టాదశ పురాణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లాకేంద్రం గంజ్ రోడ్ లోని, ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, గీతా భవనంలో గత కొన్ని రోజులుగా ప్రముఖ పౌరాణికులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే అంగరంగా వైభవంగా జరుగుతున్న శ్రీమద్ అష్టాదశ పురాణం ధ్యాన యజ్ఞం లో సోమవారం మత్స్య పురాణం గురించి భాస్కర శర్మ క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ పురాణం రోజు కు ఎనిమిది గంటల పాటు జరుగింది. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిన, పాత రాధ, సమన్వయకర్త, గీతా భవన్ కార్యదర్శి, వ్యాఖ్యాత, పంపట్టి రవీందర్, గీతభవన్ ట్రస్టీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈనాటి కార్య కార్య క్రమంలో మంచాల రాంగోపాల్, గౌరి శెట్టి రామ్ మూర్తి దేశాయ్, భాశెట్టి లవకుమార్, గౌరి శెట్టి రాజు, ఆలయ అర్చకులు రుద్రంగి గోపాల కృష్ణ, మెడిపెల్లి రాజన్న, లక్ష్మణ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ బ్రహ్మోత్సవాల వేడుకలు పురస్కరించుకొని పట్టణంలో గల విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు మూడు రోజుల పాటు జరిగే వేడుకలలో వివిధ రకాలుగా స్వామివారికిప్రత్యేకపూజలునిర్వహిస్తామని అనంతరం సెప్టెంబర్ 17 రోజున విశ్వకర్మ ఆవిర్భావ రోజున ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల లో ఊరేగించి నిమజ్జనకార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు,టీ.వీ సత్యం, పట్టణ అధ్యక్షులు సంకోజు వెంకటరమణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు మూగల మారుతి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్, పట్టణ అధ్యక్షులు గుగ్గిల్ల సత్యనారాయణ, విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు నాంపల్లి రామస్వామి ,కుంబోజునారాయణ గాజోజు నిరంజన చారి, కొత్త పెల్లి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు శ్రీ నవదుర్గ సేవా సమితి ఆహ్వాన పత్రిక అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన శ్రీ వన దుర్గ సేవా సమితి సభ్యులు.శ్రీ వనదుర్గ సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో వంజరి సంఘం గంజ్ రోడ్డు లో తృతీయ శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి అందజేశారు.



## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### బీజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు డిమాండ్ చేశారు. సోమవారం మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యకర్తలతో జగిత్యాలలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి యాదగిరి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ 1947 లో దేశానికి స్వతంత్రం వచ్చినా తెలంగాణ విముక్తి పొందలేదన్నారు. 1948 లో నైజాం పాలకుల నుంచి విముక్తి పొంది దేశంలో విలీనమైన నాటివరకు నిజాం పాలకులు, కాసీం రజ్వీ తెలంగాణ ప్రజలను చిత్ర హింసలు పెట్టారన్నారు. అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ సైనిక చర్యతో తెలంగాణ కు విమోచనం దొరికిందన్నారు. ఆనాటి నిజాం పాలకుల దుష్ట పాలన నుంచి విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని ఎప్పుడు బిజెపి ప్రభుత్వాలను కోరుతూనే ఉందన్నారు. కాని ఏ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని నిర్వహించడము లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1998 లో బిజెపి రాష్ట్ర శాఖ సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవ ముగా నిర్వహించాలని పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపట్టిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామని కాలం గడిపిందని తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఐన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్, నల్గొండ తిరుపతి పిల్లి శ్రీనివాస్, దశరథ రెడ్డి , భూమి రమణ కుమార్, పెద్ది గంగా రాజం, జుంబర్తి దివాకర్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మండల అధ్యక్షులు గడ్డం రామిరెడ్డి, మర్రిపల్లి సత్యం, జున్ను రవీందర్, జున్ను రాజేందర్ తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్ జి ఎఫ్ పోటీలకు ఎంపికైన చలిగల్ విద్యార్థులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త జగిత్యాల

మండలం రూరల్ చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొలాస జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9 10 తేదీల్లో జరిగిన జగిత్యాల రూరల్ మండల స్థాయి పాఠశాలల కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ లో పాల్గొని 29 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలలో పాల్గొను జగిత్యాల రూరల్ మండల జట్టుకు బాలికల నుండి అండర్ 14 అండర్ 17 విభాగంలో అక్షయ అవంతిక అనుప్రియ మధుమిత హారిక రచన గమ్య గీతిక హరిణి శిరీన్ మిత్ర సంజన సాత్వియా వర్షిని నిచిత లోహిత పూర్విక అర్పు బాలుర అండర్ 14 అండర్ 17 విభాగంలో లక్షి త్ మనోజ్ కౌశిక్ హరి వర్ధన్ శ్రీకృష్ణ జీవన్ సాయి నివాస్ సాయి చరణ్ గౌతం ఉమర్ అలీ కళ్యాణ్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా దేవి తెలిపారు ఎంపికైన విద్యార్థులను పాఠశాల పిడి వెంకటలక్షి ్మని ప్రధానోపాధ్యాయురాలు లతా దేవి పాఠశాల చైర్మన్ నీరటి సుకన్య ఉపాధ్యాయులు అభినందించారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మండలంలోని అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు పరిశీలించారుగ్రామంలో ఎన్ని ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయనీ, ఎన్ని ఇండ్లు లెంటల్ లెవల్ లో ఉన్నాయి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్, స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి అయిన 24 గంటల్లో హౌసింగ్ ఏ ఈ లు ఫోటో కాప్చర్ పూర్తి చేయాలని అన్నారు.కొన్ని చోట్ల ఫోటో కాప్చర్ లెట్ చేయడం జరుగుతుంది అలా జరగకూడదు అని అన్నారు.గ్రామంలో సోమవారం స్లాబ్ వేసిన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇంటి పనులు ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుందని లబ్దిదారుడిని అడిగారు. మేస్త్రీ కి ఎంత ఇస్తున్నావ్ , ఇటుక ఎంత కి కొనుగోలు వేశావు అని ఆరా తీశారు. ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ బిల్లు లు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ వరకు వచ్చిన వాటిని ఫోటో తీసి అప్లోడ్ చేస్తారని వారం రోజుల్లో బిల్లులు వస్తాయని లబ్ధిదారులకి తెలిపారు. మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసుకోవాలి అని లబ్దిదారుడితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లింగ బసవేశ్వర ఆలయంలో తలనీలాల సేకరణ

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం లో సోమవారం తలనీలాలు సేకరణ, కొబ్బరికాయలు కిరాణం టెంట్ హౌస్ కిరాయి ఇచ్చుట కోసం వేలంపాటలు నిర్వహించారు. గురజాల కు చెందిన శ్రీరాం జాన్ 10 లక్షల ఇరవై ఆరు వేలకు తలనీలాలు సేకరించే కొను పొందారు. వలిగొండ అరూరు కు చెందిన ఏ. శ్రీకాంత్ రెడ్డి 3 లక్షల 76 వేలకు కొబ్బరికాయలు, కిరాణం, టెంట్ హౌస్ కిరాయికి ఇచ్చుకునే హక్కును పొందారు. 2025 అక్టోబర్ 1 వ తేదీ నుండి 30 సెప్టెంబర్ 2027 వరకు రెండు సంవత్సరాల కాలం హక్కు కలిగి ఉంటారని దేవాదాయ కార్యనిర్వహణాధికారి ఎన్. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎన్. నిఖిల్, దేవాలయ చైర్మన్ సంధి గారి బస్వయ్య, ధర్మకర్తలు ఏ. గోపాల్ రెడ్డి ఎ.



బలరాం మాజీ చైర్మన్ ఆల్వ వీరారెడ్డి, రామకృష్ణారెడ్డి, గండు ఆంజనేయులు, రామ్ కొండల్, ఝురుపుల రాం సింగ్, పోతుల వీరయ్య, కైతి వాణి, నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ నిర్వాహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

*భువనగిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియలో భాగంగా ప్రత్యేక ప్రోత్సాహక పునర్విమర్శకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన ఆయన 2002లో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ డేటాను ప్రస్తుత 2025 ఓటరు జాబితాతో పోల్చి పరిశీలించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 20-25 సంవత్సరాలకు ఒకసారి ఓటరు జాబితాలో డూప్లికేట్, దొంగ ఓట్లను తొలగించే లక్ష్యంతో ఎస్.ఐ.ఆర్ చేపడతారని గుర్తుచేశారు. తెలంగాణలో గతంలో 2002లో ఈ ప్రక్రియ జరిగిందని, తాజాగా బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కూడా అమలు చేసినట్లు తెలిపారు.ఎస్.ఐ.ఆర్ సమర్థవంతంగా నిర్వహించాలంటే మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ, అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్ , 2025 ఎస్.ఎస్.ఆర్ జాబితాల హార్డ్ కాపీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.2002 జాబితాలో ఉన్న పేర్లను 2025 జాబితాతో పోల్చి, రెండు జాబితాల్లో కామన్‌గా ఉన్నవారిని మినహాయించి, కొత్తగా నమోదు అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరల ధృవీకరించాల్సి ఉంటుందని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దార్లు, బి.ఎల్.ఓలు, సూపర్ వైజర్లతో రెగ్యులర్ సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించుకుని ఆచరణాత్మక కార్యాచరణను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు జిల్లా కలెక్టర్ (రెవిన్యూ) జి.వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, ఎన్నికల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా వారం రోజుల్లో నివేదిక అందజేస్తామని తాసిల్దార్ హామీ

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :*

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ700 సర్వే నెంబర్ లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి 20 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదని అనేక మార్లు కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇండ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. రెండు నెలల క్రితం 700 సర్వే నెంబర్ లో పేదలు గుడిసెలు వేసుకుంటే అధికారులు నెల రోజులలో సమస్య పరిష్కరిస్తామని మూడు నెలలు గడుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించగా తాసిల్దార్ అంజిరెడ్డి మాట్లాడుతూ వారం రోజులలో సర్వేను పూర్తిచేసి పై అధికారులకు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ నాయకులు బర్ల వెంకటేష్, వల్లా దాస్ అంజయ్య, దండు గిరి,ఈర్ల రాహుల్,కొత్త లలిత,



మాటూరి కవిత,,కొత్త లక్ష్మయ్య,నరాల నరసింహ, గుడిసెల పోరాట నాయకులు దొడ్డి శంకర్,పిట్టల చంద్రశేఖర్, కన్నబోయిన కృష్ణవేణి, కన్నబోయినా అరుణ,గుండె గళ్ళ భారతమ్మ, కళావతి, స్వరూప, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



*రామన్నపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవా*

ప్రభుత్వ వసతి గృహాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పించిందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక హాస్టల్ వెల్ఫేర్ అధికారి సుధాకర్ సూచించారు. స్థానిక ఎస్సీ బారుర వసతి గృహంలో తల్లిదండ్రులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు తదితర విషయాలను విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు వివరించారు. హాస్టల్లోని మెనూ వివరాలను, పౌష్టిక ఆహారం యొక్క వివరాలను వసతి గృహ సంక్షేమ అధికారి వివరించారు. నేడు ఉన్నత స్థానంలో ఉన్న అనేకమంది ప్రభుత్వ వసతి గృహంలోనే ఉండి చదువుకున్న వారేనని వారు తెలిపారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తరచూ విద్యార్థులు యొక్క వివరాలను తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేశం, స్వామి, జమ్మయ్య, సైదులు, కృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల ఇంటింటి సర్వే

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*



మండలంలోని వెంకిర్యాల పడమటి సోమారం గ్రామాలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని తెలంగాణ సామాజిక సంక్షేమ ఆర్మీ మహిళా కళాశాల ప్రత్యేక శిబిరాలు కొ నసాగుత న్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు సోమవారం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా గ్రామ ప్రజల విద్య, ఉపాధి ఉద్యోగానికి సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామంలోని కొన్ని జనావాసాలలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.సర్వేకు గ్రామ ప్రజలంతా ఎంతో మంచి సహకారం అందించారని, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. శ్రవంతి, డాక్టర్ ఎన్. పవని, ముస్తఫా, మధు, రాము మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వార్తా ప్రభావం

# అవకతవకలపై నిష్పక్షపాతంగా విచారణ జరుపుతాం

**జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీధర్**

*భువనగిరి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

నిబంధనలకు విరుద్ధంగా సహకార సంఘాల్లో నిధులు ఖర్చు చేసి దుర్వినియోగం పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా ఎటువంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా విచారణ జరుపుతామని జిల్లా సహకార అధికారి ఎన్ .శ్రీధర్ తెలిపారు .సోమవారం వార్తలో దినపత్రికలో డీలు కుదిరినట్లేనా..! అప్పుడు అక్రమం, ఇప్పుడు సక్రమం అనే శీర్షికతో వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి ఆయన స్పందించారు. సహకార సంఘంలో ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఎవరైనా ఎటువంటి కాంట్రాక్టు పనులు చేయవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, ఇటీవల కొన్ని సహకార సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా పాలకవర్గ సభ్యుల పేర్ల మీదనే తీర్మానాలు చేసి వివిధ అభివృద్ధి పనుల పేరిట చెక్కుల లావాదేవీలు జరిపారని ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమేనని, వాటిపై సమగ్రమైన విచారణ నివేదిక తెప్పించేందుకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఒక సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఆరోపణలు ,ఫిర్యాదులపై సహకార చట్టం సెక్షన్ 51 కింద ప్రత్యేక విచారణకు ఆదేశించిన విషయం వాస్తవమేనని, విచారణ నివేదిక ఇచ్చే సందర్భంలో అందుకు సంబంధించిన వివరాల పేపర్లు లేనందున కొంత జాప్యం జరిగిందని, ఇందుకు సంబంధించిన విచారణ నివేదిక తమకు అందిందని, ఇందులో ఎటువంటి అక్రమాలు జరిగినట్లు నివేదికలో వెల్లడైనట్లయితే అందుకు బాధ్యులైన వారిపై ఎటువంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలను పాటించకుండా తప్పుడు రికార్డులు సృష్టించి చెయ్యని పనులు చేసినట్లు బిల్లులు తయారు చేసినట్లు విచారణలో వెల్లడైతే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి సి ఓ పేర్కొన్నారు.

# రేపాకలో సూచిక బోర్డులు ఏర్పాటు

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



మండలములోని రేపాక గ్రామములో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సోమవారం సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.కిష్టాపూర్ గుండారం,బెజ్జంకి,సిద్దిపేట అనంతగిరి,ఇల్లంతకుంట వెళ్లే ప్రయాణికులకు దారి తెలియడానికి బోర్డులు ఏర్పాటు చేసినట్లు స్థానిక మాజీ ఎంపీటిసి సుమలత మల్లేశం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్,ఎట్ల ఐలయ్య,కూన మారుతి,సందవేని బాలయ్య, పందుగ లచ్చయ్య,నర్ర నవీన్, కూన సంతు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడేళ్ల అనంతరం..మత్తడి దూకుతున్న నమాజ్ చెరువు



గంభీరావుపేట, (ప్రభాతవార్త:

రైతుల కళ ఫలించింది. మూడేళ్ల విరామ అనంతరం గంభీరావుపేట మండల కేంద్రంలోని నమాజ్ చెరువు సోమవారము మత్తడి దూకుతుంది. రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మాచారెడ్డి మండలం పల్వంచ వాగు ఉదృతంగా ప్రవహించి తద్వారా వస్తున్న వరద నీటితో చెరువు పూర్తిస్థాయిలో నిండి మత్తడి దూకుతుంది. మూడేళ్ల అనంతరం చెరువు నిండి మత్తడి దూకుతుండడంతో ప్రాంత రైతులు ప్రజలు హర్షిస్తున్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త



ప్రజావాణి కు వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 185 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు . ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో వైద్య శిబిరం

గంభీరావుపేట, (ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ పాఠశాలలో సోమవారము వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలో ఆరు నుండి ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారులు అరుణ, అఖిల్, ప్రిన్సిపాల్ శ్రీలత, ఫార్మసిస్ట్ పవిత్ర, ఏఎన్ఎం శిరీష లతోపాటు ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో 36 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరణ

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే స్వీకరించారు . ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# కలెక్టరేట్లో వృద్ధుడు ఆత్మహత్యయత్నం

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త



కన్న కొడుకు పట్టించుకోవడంలేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న ప్రజావాణి హాల్ ఎదుట ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన అజ్మీర విఠల్ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. వెంటనే స్పందించిన సిబ్బంది కలెక్టర్ వాహనంలో సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తన కొడుకు నరేష్ తమని పోషించడం లేదని విఠల్ భార్య వీరవ్వ ఆరోపిస్తోంది. కన్న కొడుకు ఇంట్లో నుంచి గెంటేసి తమను చంపుతానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమనుషులు, పోలీసుల సమక్షంలో మాట్లాడిన తమకు న్యాయం జరగడం లేదని వృద్ధురాలు వాపోయింది.

# రోడ్డు మరమ్మత్తు చేపట్టిన రైతులు

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త

మండలములోని తాళ్లపల్లి రైతులు వర్షానికి పాడైనా రోడ్డును సోమవారం మరమ్మత్తు చేశారు. గత కొద్ది రోజుల క్రితం భారీగా కురిసిన వర్షానికి తాళ్లపల్లి గూడెం గ్రామాల మధ్య రోడ్డు గండి పడటముతో అటుగా వెళ్లే రైతులు జెసిబి ట్రాక్టర్ ల సాయముతో గండిని పూడ్చారు.అధికారులకు సమాచారం అందించిన స్పందించకపోవడంతో స్వయంగా రోడ్డు మరమ్మత్తు చేశామని గ్రామ రైతులు పేర్కొన్నారు.అంతే కాకుండా రహీం ఖాన్ పేట అనంతారం గ్రామాల మధ్య రోడ్డు పూర్తి అధ్వంనంగా మారడముతో గుంతలు పూడ్చి వేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుష్పలత నాగయ్య, వెంకటేశం,శ్రీనివాస్,ప్రభాకర్, సుధాకర్,నాగరాజు, రామస్వామి,వెంకట్ రెడ్డి,నర్సయ్య,కిట్టు,కిరణ్ రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

# డాక్టర్ రాజగోపాల్ కు ఘనంగా సన్మానం

సిరిసిల్ల బ్యూరో, (ప్రభాతవార్త

పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజగోపాల్ ను ఘనంగా సన్మానించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారము డాక్టర్ బి. రాజగోపాల్ విశ్రాంత ప్రిన్సిపల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో గురుపూజోత్సవం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గా అవార్డు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ రాజగోపాల్ దంపవతులను ప్రిన్సిపల్, శాఖాధిపతులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇందుకోసం రూ.1,52,025/ (అక్షరాల రూపాయలు ఒక లక్ష యాభై రెండు వేల ఇరవై ఐదు) రూపాయల చెక్కును ప్రిన్సిపల్ పి.ప్రభాకరాచారికి అందజేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరము వచ్చే వడ్డీని రూపాయలు 10 వేలకు తగ్గకుండా ప్రతి సంవత్సరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి స్వాతంత్ర దినోత్సవ రోజున ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.




# రెవెన్యూ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

గంభీరావుపేట, (ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారము గంభీరావుపేట మండలం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వికలాంగులకు 6 వేలు పెన్షన్, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, గీత కార్మికులకు 4 వేల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ మారుతి రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, (ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయిలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సోమవారము ఘనంగా సన్మానించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఇరువురు జిల్లా పరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయులు, ఇరువురు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, నలుగురు స్కూల్ అసిస్టెంట్, నలుగురు ఎస్ జి టి ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో అనముల రాజేందర్, మండల విద్యాధికారి గంగారాం లతోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ కి సన్మానం

.తంగళ్లపల్లి,(ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని యాదవ సంఘం కార్యాలయంలో చిన్న లింగాపూం ,దేశాయి పల్లె గ్రామాల యాదవ సంఘం కొత్త పాలక వర్గానికి యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, మండల యాదవ సంఘం నాయకులు శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం బలపేతానికి, ఐక్యతకు,అభివృద్ధికి కృషి చేయాలని నూతన గ్రామ కమిటీ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు గోట్ల అయిలయ్య, చెన్నవేణి తిరుపతి,గోగు శ్రీనివాస్,చిన్న లింగాపూర్ యాదవ సంఘం నూతన అధ్యక్షులు బొల్లవేణి ఎల్లం యాదవ్,ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు,దేశాయి పల్లె యాదవ సంఘం అధ్యక్షులు తుమ్మల కొమురయ్య యాదవ్,ఉపాధ్యక్షులు బొంగు కుంటయ్య,ప్రధాన కార్యదర్శి జూపల్లి వరశురాములు,మహేందర్,జక్కుల కొమురయ్య, సింగర్ వేణి లచ్చయ్య,బినవేని మల్లేశం, అన్నవేని రాజు,కుంటయ్య,మేఖల రమేష్,తిరుపతి,శ్రీకాంత్ యాదవ సంఘం నాయకులుపాల్గొన్నారు..

# మహిళాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

**మాజీ మంత్రివర్యులు**

**తాటిపర్తి జీవన్ రెడ్డి**

**ఘనంగా మహిళా కాంగ్రెస్**

**41 ఆవిర్భావ వేడుకలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం అని, మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ఏర్పాటు జరిగిందని, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ మహిళా కాంగ్రెస్ ఆవిర్భవించి 41 ఏళ్ళు పూర్తయినా సందర్భంగా మహిళా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1940 నుంచే మహిళా కాంగ్రెస్ ఆవిర్భావం కు అడుగులు పడ్డాయని, 1952 లో కాంగ్రెస్ పార్టీకి మహిళా విభాగం ఏర్పాటు చేయబడినప్పటికి 1983 సంవత్సరం లో ముంబయి లో జరిగిన ఏ ఐ సిసి సమావేశం లో స్వతంత్ర సంస్థగా ఏర్పాటవగా, 1984 లో



బెంగుళూరు లో జరిగిన జాతీయ సమావేశం లో మహిళా కాంగ్రెస్ ఒక ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి ఢిల్లీ నుండి మండల, పట్టణ స్థాయికి కాంగ్రెస్ విస్తరణ జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు మహిళా అభ్యున్నతి తో పాటుగా ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేస్తూ, మహిళా ఆరోగ్యం దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్ గారు తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40 ఏళ్ల క్రితం మహిళ కాంగ్రెస్ ను ప్రారంభించారని తెలిపారు. మహిళ సాధికారత, మహిళ చైతన్యం, ఆర్థిక ప్రోత్సాహకాలు, రాజకీయాలలో ఉన్నత పదవులు మహిళలకు ఇచ్చి గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో 33!! మహిళలకు సమర్థవంతంగా వినియోగించడంతో పాటుగా, కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు, నిరుపేద వర్గాల వరకు అవగాహనా కల్పించాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు మహిళల ఆరోగ్యం, గౌరవం కాపాడడం పై కూడా మహిళా కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుందని, ఇందులో భాగంగా ప్రియదర్శిని ఉడాన్ యోజన ద్వారా పేద మహిళలకు శానిటరీ న్యాప్ కిన్స్ పంపిణీ చేసి, శుభ్రత అలవాట్లను ప్రోత్సాహించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణంతక వ్యాధుల నివారణే లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం, సేవా నిరతి తో ముందుకు సాగుతున్న మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాల్సిన బాధ్యత ప్రతి సభ్యురాలిపై ఉందని, జిల్లాలో మరింత పటిష్టం కొరకు ప్రతి ఒక్కరూ తమవంతు తోడ్పాటును అందించాలని విజయలక్ష్మి కోరారు. పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లాల సరిత, మేడిపల్లి మండల అధ్యక్షురాలు మ్యాదరి లక్ష్మి, లత, రూప, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**సుదర్శన్ రెడ్డి**

**2002 ఓటరు జాబితాను ప్రస్తుత**

**జాబితాతో పోల్చాలి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002**

**పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష**

**నిర్వహించిన సీఈఓ సుదర్శన్ రెడ్డి.**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి



జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని వివరించారు .ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో. ...అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జగిత్యాల, మెట్టుపెల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, ఎమ్మార్వో లు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**


**బాధితులకు సత్వర న్యాయం**

**జరిగేలా చూడాలని**

**అధికారులకు ఆదేశం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలిసి వారి



సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదుల ను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.




# ప్రభుత్వం ఆసరా పెన్షన్లు వెంటనే అందజేయాలి

**ప్రభుత్వం మౌనం వీడి చేయూత పెన్షన్లు పెంచాలి**

**జగిత్యాలలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆసరా పెన్షన్లు పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడి పెన్షన్ వెంటనే పెంచాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాహసిల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా జగిత్యాల తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆసరా పెన్షన్ దారులతో కలిసి ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6వేలు చేయుత పెన్షన్ దారులకు 4వేలు పెంచుతామని హామీ ఇచ్చిఅమలు చేయడం మరిచారన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని కోరారు. పెన్షన్లు పెంచకపోతే రానున్న స్థానిక ఎలక్షన్లో పెన్షన్ దారుల అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని ఓడ కొడతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పెన్షన్ దారులతో కలిసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, వీహెచ్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, దివ్యాంగులు రాజేష్, మణికంఠ, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంక్షేమ పథకాల ఆన్లైన్ కు సి ఎస్ సి సెంటర్లకు అనుమతినివ్వాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను, పౌర సేవలను, రెవెన్యూ సర్వీసులు, ఆర్ టి ఏ సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ అప్లికేషన్ సేవలకు సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్లకు అవకాశం కల్పించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. గ్రామస్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సి ఎస్ సి ద్వారా ఆన్ లైన్ చేసే అనుమతిని ఇవ్వాలని తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ సభ్యులు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 565 కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎంకెవి, వంటి అనేక కార్యక్రమాలను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికేషన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న సెంటర్ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు అప్లికేషన్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పథకాలకు సంబంధించి కూడా ఆన్లైన్ చేసే అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ అనిల్, చిలుక మనోహర్, రఘుపతి రెడ్డి, మల్లేష్, నిజనపురం శేఖర్, గణేష్, సాగర్, రాజేష్, తిరుపతి, చంద్ర మోళి, సురేష్, నవీన్, సతీష్ పాల్గొన్నారు.



# కరీంనగర్ లో పాస్ పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

**సామాన్యులకు చేరువలో పాస్ పోర్టు సేవలు**
**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:






ఒకప్పుడు పాస్ పోర్ట్ పొందాలంటే నెలల సమయం పట్టేది, బ్రోకర్లకు పెసలు ఇవ్వాల్సి వచ్చేది ఇప్పుడు ఆ సమస్య లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణలో 5 పాస్‌పోర్టు సేవా కేంద్రాలుంటే అందులో కరీంనగర్ ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 2014లో కరీంనగర్ పాస్‌పోర్టు సేవా కేంద్రం నుండి సేవలు ప్రారంభమైనట్లు తెలిపారు.పెరుగుతున్న డిమాండ్,అవసరాలను దృష్టిలో పెట్టుకుని 2022లో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రంగా అభివృద్ధి చేసుకున్నామని వివరించారు.ఆదివారం వరకు ఉన్న భవనంలో కొన్ని ఇబ్బందులు ఉండేవన్నారు.పరిమితమైన సౌకర్యాలు మాత్రమే ఉండేవన్నారు.పాస్‌పోర్టు సేవలకోసం వచ్చే ప్రజలు కొంత ఇబ్బందిగా ఫీలయ్యేవారు,వాటిని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కరీంనగర్ ఫార్చ్యూన్ మాల్‌లో పాస్ పోర్టు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై ప్రజలకు, ఇక్కడి స్టాఫ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.కొత్తభవనంలో విస్తారమైన వెయిటింగ్ హాలు ఉందన్నారు. చిన్నపిల్లల సంరక్షణ గది, పార్కింగ్ సౌకర్యం, వీల్‌చైర్ వంటి అనేక సౌకర్యాలు ఉన్నయన్నారు.కరీంనగర్ పాస్‌పోర్ట్ సేవాకేంద్రం ఇప్పటికే ప్రతిరోజు సగటున 230 స్లాట్లను నిర్వహిస్తోందన్నారు. ఈ సంఖ్యను 500 కు పెంచేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కొత్త భవనం ద్వారా మరింత సామర్థ్యంతో పని చేసి, విద్య, ఉపాధి, వ్యాపారం లేదా వ్యక్తిగత కారణాల కోసం విదేశాలకు వెళ్లదలచిన యువతకు, వృత్తి, వ్యాపారుల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించే అవకాశం ఏర్పడిందన్నారు. కరీంనగర్ మధ్యలో ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలకు ఇక్కడికి చేరుకోవడం సులభం అవుతుందన్నారు. భవిష్యత్తులో పాస్‌పోర్ట్ సేవల ప్రధాన కేంద్రంగా కరీంనగర్ మారే అవకాశాలున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే పర్మినెంట్ బిల్డింగ్ కట్టించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.తెలంగాణ రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ ను ఆయన అభినందించారు.అనంతరం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పాస్ పోర్ట్ సేవకేంద్రం అప్రెడేషన్ చేయడం సంతోషకరమన్నారు.కరీంనగర్ పాస్‌పోర్ట్ కేంద్రం రాష్ట్రంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడున్న 250 స్లాట్స్ ను,500 స్లాట్స్ చేయాలని బండి సంజయ్ కి విజ్ఞప్తి చేశానన్నారు. గతంలో సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కి వెళ్తే ఉదయం 4 కి వెళ్ళి లైన్ లో నిలబడాల్సి వచ్చేదన్నారు. రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయంతో త్వరగా పాస్ పోర్ట్ పనిపూర్తి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ రీజనల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 ఫిబ్రవరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించలేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు.ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.పరిష్కరించిన దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగా జిల్లాలో 32వేల 777 మంది నమోదు లక్ష్యం నిర్ణయించగా 69 వేలా 958 మందిని ఈ కార్యక్రమంలో చేర్పించి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు, స్వయం సహాయక సంఘాల్లో బాలికలు, వయోవృద్ధులు, దివ్యాంగులను చేర్పించడం వంటి కార్యక్రమాల్లోనూ జిల్లా ముందు వరుసలో ఉందన్నారు.హైదరాబాద్ తర్వాత స్థానంలో కరీంనగర్ ఉందన్నారు.దీంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు.ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**ప్రజావాణికి 387 దరఖాస్తులు:**

"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 387 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలు విజయవంతం చేయాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




ఈనెల 17 నుండి వచ్చే నెల 16 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలను విజయ వంతం చేయాలని అడిషన ల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోషణ మాసోత్స వాలపై వివిధ శాఖల అధికారులతో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలరోజుల పాటు జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పోషకాహారం ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం, పోషణ పర్యవేక్షణపై గ్రామస్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు తూచడం, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పోషకాహారం ప్రాధాన్యత వివరించడం, మగవారికి వంటల పోటీలు నిర్వహించడం, కిశోర బాలికలకు వైద్య పరీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిపాల ప్రాధాన్యత, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, పరిశుభ్రత పాటించడం, పోషకాహారాల ప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్య, వైద్య, పంచాయతీరాజ్,మెప్మా, డిఆర్డిఓ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోషణ మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి చేయూత

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించవలసిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత,వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో కొత్తపల్లి మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి గన్నె లక్ష్మణ్ కు మండల పరిధిలోని పలు క్రీడాకారుల సౌకర్యార్థమై టీ షర్ట్ లను వారి సొంత నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు తగిన వనరులతో పాటు ఉత్సాహాన్ని అందించవలసిన అవసరం ఎంతగానో ఉందని గుర్తుచేశారు.విద్యార్థులు వారికి ఇష్టమైనటువంటి క్రీడను ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం పొంది ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కోసం...రైతన్నలకు తప్పని కష్టాలు

**సొసైటీ ఎదుట చెప్పుల తో క్యూలైన్**

మానకొండూర్, ప్రభాతవార్త:



యూరియా కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్నప్పటికీ రైతులకు కష్టాలు తప్పడం లేదని మండల రైతులు ఆరోపిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని సొసైటీగోదాం ఎదుట తెల్లవారు జామునే యూరియా కోసం రైతులు, మహిళలు, వారి చెప్పులను క్యూ లైన్ లో పెట్టుకున్నారు. సెంటర్ నిర్వాహకులు యూరియా బస్తాల కోసం టోకెన్లు జారీ చేశారు.గంటల తరబడి నిలబడితే ఒక్కబస్తా మాత్రమే విక్రయించడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేశారు.పంట సాగుకు రెండవ దశలో,చివరి దశలో మందు చల్లవలసిన అవసరం ఉన్నప్పటికీ యూరియా బస్తాలు అందుబాటులో లేకపోవడంతో వరి పంట ఎర్ర పడుతుందని దీంతో పంట నష్టం చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు చేసి పంటసాగు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు రైతుల సమస్య పరిష్కారం కోసం సరిపడే యూరియా అందుబాటు లో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొలిపాక రాజమౌళి తండ్రి కొలిపాక మల్లయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, గుర్రం జగదీష్, నార్ల అశోక్, బీనపల్లి బాలయ్య, కొలిపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత

### - ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### - జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ భద్రత, భక్తుల ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై వివిధ శాఖల



సమన్వయంతో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆలయాల అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణం, గోపుర ద్వారాలు, క్యూలైన్‌లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధులలో సిసి కెమరాలను విస్తృతంగా అమర్చాలన్నారు. భక్తులు క్యూలైన్‌లలో ఎలాంటి ఇబ్బందులు పడకుడా పకడ్బందీగా ఏర్పాట్లు ఏస్తూ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యేలు చేపట్టాలని, ప్రధాన రహాదారుల్లో డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వేములవాడ ఎఎస్‌పి శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈవో ఎల్.రమాదేవి, ఆలయ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ నుండి సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పించాలి

### జగిత్యాల జిల్లా తపస్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త ...

విద్య హక్కు చట్టం 2009 లోని సెక్షన్ 23 ను మార్పు చేసి, 2010 కన్నా ముందు నియామకమైన అన్ని కేటగిరీలలోని ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఉండే విధంగా ప్రధానమంత్రి కార్యాలయం కు జిల్లా కలెక్టర్ల ద్వారా పంపించుటకు సోమవారం తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేందర్రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్ ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ గడ్డం మహిపాల్ రెడ్డి రాజేశ్వర్ మల్హార్ రావు శ్రీనివాస్ రావు రజనీ కాంత్ రామకృష్ణ చంద్ర శేఖర్ శ్రీనివాస్ మూర్తి గంగయ్య కిరణ్ శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు మానస విద్యార్థి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి పి. అద్వైత్ (8వ తరగతి) కరీంనగర్‌లో జరిగిన రోలర్ స్కేటింగ్ డిస్ట్రిక్ మీట్



లో అద్భుత ప్రదర్శన చేసి మెడల్ మరియు సర్టిఫికేట్ సాధించాడు. ఈ విజయంతో అద్వైత్, డిస్ట్రిక్ మరియు స్టేట్ మీట్ సెలక్షన్స్ లో అర్హత సాధించి, స్టేట్ మీట్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రజిత రావు తెలిపారు. మనసా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యం, అధ్యాపకులు, సహ విద్యార్థులు కోచ్ అభినవ్ సాయి అద్వైత్ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సిఎస్ఆర్ నిధులతో ప్రధాని మోడీ కానుకగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోమవారం సైకిళ్లు పంపిణీ చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో




గంభీరావుపేట మండలంలోని గోరంటాల, సముద్ర లింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిల్లు అందజేశారు. గోరంటాల పాఠశాలలో 13 సైకిళ్లు, సముద్రం లింగాపూర్ పాఠశాలలో 21 సైకిళ్లు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 20వేల సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి, జ్యోతి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మోహన్, ఎలేందర్ మహేష్, స్వామి, నాగరాజు గౌడ్, సర్వోత్తమ్, రవీందర్ లతోపాటు పలువురు నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో ఈనెల 17న తలపెట్టిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సెస్ ఏఈ ఆనంద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల సబ్ డివిజన్ పరిధిలోని గంభీరావుపేట, ముస్తాబద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల కు చెందిన సిరిసిల్ల సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల పరిధిలోని వినియోగదారులు తమ సమస్యలను పరిష్కార వేదిక ద్వారా తెలిపి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వివరించారు. సమస్యలున్న ప్రతి ఒక్కరూ హాజరై వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెస్ ఎండి బిక్షపతి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేదిక లో సిజిఆర్ఎఫ్2 నిజామాబాద్ ఛైర్ పర్సన్ హాజరు అవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# హుజూరాబాద్ వార్త

## యూనియన్ బ్యాంకు కస్టమర్ సెంటర్‌ను ప్రారంభించిన మేనేజర్ దొరస్వామి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

బ్యాంకింగ్ రంగంలో బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు అన్ని విధాల సేవలందించాలని బ్యాంకింగ్ అందించే సేవలకు కస్టమర్ ముగ్దుడై ఆయన ద్వారా మరో నలుగురు ఖాతాదారులు బ్యాంకులో ఖాతాలు



ప్రారంభించుకుని, లావాదేవీలు నిర్వహించినప్పుడే ఆ బ్యాంకు అనుకున్న స్థాయికి చేరుకుంటుందని అప్పుడు కస్టమర్ దేవుళ్ల ఆశీస్సులు పొందుతాయని కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని యూనియన్ బ్యాంకు మేనేజర్ దొరస్వామి నాయక్ అన్నారు. సోమవారం ఆయన యూనియన్ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు మనుగడకు కస్టమర్ సర్వీస్ సెంటర్ అత్యంత ప్రధానమని, ఈ సెంటర్‌ను ఖాతాదారులు సద్వినియోగం చేసుకుని బ్యాంకు సేవలను అందుకోవాలని మేనేజర్ విజ్ఞప్తి చేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఆర్డివో కేమ్‌చంద్, ఏరియా మేనేజర్ కిరణ్, బ్యాంకు ప్రతినిధి సమ్మెట అచ్యుత్, లతో పాటు పలువురు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో.. వికలాంగుల పెన్షన్ పెంపుకు ఎమ్మార్వోకు వినతి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని వృద్ధులకు, వికలాంగులకు ఆరు వేల పెన్షన్ ఇస్తామని, ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక మండలాల పరిధిలో ఎమ్మార్పిఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులు బ్యానర్లు, ప్లేకార్డులు చేతపట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి అంబాల రాజు, జమ్మికుంట మండల ఇంచార్జి మిట్టపెల్లి రాజేష్‌లు మాటా డుతూ తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఆరువేల రూపాయల పెన్షన్ పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, నేత, బీడి కార్మికులకు, ఇతర పెన్షన్ దారులకు నెలకు 4000రూపాయల పెన్షన్ పెంచాలని ఇప్పటికి నూతన పెన్షన్‌కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త పెన్షన్ అందించాలని వారు డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఏర్పడి 22నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌లు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే ఇచ్చిన హామీలకు కట్టుబడి పెన్షన్లు పెంచాలని అంబాల రాజు డిమాండ్ చేసారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లు పెరిగాయని, ఈ విషయం తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని రాజు విజ్ఞప్తి చేసారు. తక్షణమే పెన్షన్ల పెంపు కార్యక్రమం చేపట్టాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అంబాల రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు ముత్యాల రంగయ్య, నేర్పటి రవి, గుండ్ల నాని, దాసారపు రవి, సిహెచ్ వైకుంఠం, చిట్యాల ఒదయ్య, రమేష్, సులోచన, కృష్ణ, వెంకన్న, శోభ, శ్రీనులతో పాటు పలువురు వికలాంగులు పాల్గొన్నారు.



# రామగుండం ప్రాంతాన్ని మోడల్ సిటీగా మారుస్తా





ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమంలో 50 సంవత్సరాలు వెనుకబడ్డ రామగుండం ప్రాంతాన్ని మోడల్ సిటీగా మారుస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో పూర్వవైభవం తీసుకొస్తానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో చేపడుతున్న సుమారుగా 2 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 300 కోట్లతో అత్యాధునిక హంగులతో ఆసుపత్రిని, 25 కోట్లతో గుండె సంబంధిత ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు ఇవ్వడం కోసం మూడు ఎస్టీపీలను నిర్మిస్తున్నామని అన్నారు. నగరంలోని ప్రతి కాలనీకి ప్రాధాన్యత ఇచ్చి సమగ్ర అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పౌరుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల విస్తరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చిన గత ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తూ ప్రతిపక్ష నాయకుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడన్నారు. మైటింక్లయిన్‌కాలనీ పట్టణఅధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, నాయకులు మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, బదావత్ శంకర్‌నాయక్, మార్కరాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, జక్కుల దామోదర్, తిప్పారపు శ్రీనివాస్, అనుమ రాములు, ఇరికి మహేష్, అష్రఫ్, మొత్కూరి అవినాష్, కేశవులు, ప్రశాంత్ గౌడ్, మహిళ నాయకులు భారతి, రాజేశ్వరి తదితరులున్నారు.

పెద్దపల్లి వార్త

## 19న జాబ్ మేళా నిర్వహణ

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలిపెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 19న సోమవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలిపెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 19న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో జాబ్‌మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9059506807 సంప్రదించాలని తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ పెద్దాపూర్ లో మాదిరి ఎన్నికల నిర్వహణ

జూలపల్లి, ప్రభాతవార్త:





జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల విధానము, ఓటు వినియోగంపై ప్రత్యక్ష అవగాహన కలిగించడానికి మాదిరి ఎన్నికలు నిర్వహించడంజరిగింది. ఈ ఎన్నికలలో విద్యార్థులు తమ ఓటు హక్కు వినియోగించుకొని తమ తరగతి నాయకులను బ్యాలెట్ ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులే ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించారు. తద్వారా విద్యార్థులకు ఎన్నికల విధానము, ఎన్నికల విధులు, ఓటువినియోగంపై అవగాహన ఏర్పడినదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రాగమయి తెలిపినారు.

## మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలి

ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మాతాశిశు సంరక్షణ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఆసుపత్రిలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. పెద్దపల్లిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంసిహెచ్‌లోని ఔట్ పేషెంట్ బ్లాక్‌లు, ఆపరేషన్ థియేటర్‌లు, గర్భిణి స్పెషల్ వార్డులు, చిన్న పిల్లల వార్డులను, ల్యాబ్, మందుల పంపిణీ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఔట్‌పేషెంట్ సేవలసమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో సెప్టెంబర్ నెలలో 136 ప్రసవాలు జరిగాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు 100శాతం ఎఎన్‌సి రిజిస్ట్రేషన్ చేయాలని, టీకాలు సకాలంలో వేయాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రవక్త మహ్మద్ జన్మదినం సందర్భంగా జమాత్‌ఎ‌ఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంకు నిత్యవసర సరుకులను సోమవారం అందజేశారు. అదేవిధంగా కేంద్రంలోని మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎ.మోహిద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, పేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ మతీనుద్దీన్, అరీఫుద్దీన్, సయ్యద్ ఇమ్రాన్ సూఫీ, రహీమ్ అజీజీ, రౌఫ్ అజీజీ, ఎం.ఎ.వాహెద్, షేక్ అహ్మద్, జమీరుద్దీన్, మహ్మద్ హుస్సేన్, మహ్మద్ జమీర్, సయ్యద్ ముజాఫరుద్దీన్, నౌషీద్ అలీ, సయ్యద్ హషీర్, ముసాబ్ అబ్రార్, జిబ్రాన్ మొహియుద్దీన్, సయ్యద్ ముజాయిఫుద్దీన్ తదితరులున్నారు.

## గాయత్రిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల యాజమాన్యం, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం వల్ల ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు వాళ్ళ పరీక్ష ఫీజులు, బుక్స్ ఇతర ఖర్చులకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆదివారం స్కాలర్‌షిప్స్ విషయంలో ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడం వల్ల అన్ని డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక బంద్ పాటిస్తాయని అన్నారు.

## అనారోగ్య బాధితులకు సేవలందించేందుకు నలుగురు వాలంటీర్ల నియామకం

త్వరలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తాం

ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందుకు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నలుగురు వాలంటీర్లను నియమించడం జరిగిందని ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వచ్చే బాధితుల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతోపాటు వివిధ రకాల సేవలందించేందుకు నలుగురు వాలంటీర్లను నియమించేందుకు కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ వాలంటీర్లు ఉదయం9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సేవలందించనున్నట్లు తెలిపారు. అలాగే త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వాలంటీర్లను నియమించిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంఓ విజయ్ కుమార్, మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

చేపల సంచార వాహనాన్ని పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పంపిణీ చేసిన చేపల సంచార వాహనాన్ని పరిశీలించారు. ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చనకు రూ.10 లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనాన్ని 60శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా చేపల విక్రయ వాహనాన్ని అందించడం జరిగిందని అన్నారు. చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం ఉంటుందని, నాణ్యమైన చేపలు లబ్ధిదారులకు అందిస్తూ బాగా వ్యాపారం చేయాలని, మంచి లాభాలు సంపాదించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కాళిందిని, తదితరులున్నారు.

# అన్నదాతకు ఆత్మీయ సన్మానం

మల్యాల, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలలోని యువ రైతులకు హైదరాబాదులో జరిగిన అన్నదాత ఆత్మీయ సమ్మేళనం మల్యాల మండల కేంద్రంలో చెందిన



యాగండ్ల లక్ష్మీ నారాయణకు ఉత్తమ అన్నదాత సన్మానం పొందారు, ఈ మేరకు హైదరాబాదు బేగంపేటలోని హరిత ప్లాజాలో జరిగిన అన్నదాతకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నదాత లక్ష్మీ నారాయణకు జ్ఞాపిక తో పాటు శాలువాతో సన్మానం చేశారు, కాగా యాగండ్ల లక్ష్మీ నారాయణ స్వయంకృషితో వ్యవసాయ రంగం లోనే కాకుండా, పశు పోషణ రంగంలో కూడా తనదైన శైలిలో ఉపాధిని సాధించుకొని ఇతరులకు మార్గదర్శకంగా నిలిచారు, లక్ష్మీ నారాయణకు అన్నదాత అవార్డు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు,

# పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మల్యాల, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వివిధ పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంగి సతీష్ కోరారు, సోమవారం ఈ మేరకు ,



మల్యాల మండల కన్వీనర్ ముప్పారపు రామస్వామి తో కలిసి మల్యాల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు, వితంతువులకు 2 వేల నుండి 4 వేలు వికలాంగులకు 4 వేల నుండి 6 వేలు పెంచి పెన్షన్లను ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు, ఇచ్చిన హామీని నిలబెట్టకుండా దాటవేస్తు, నిధుల కొరత ఉందని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు, ప్రభుత్వం వద్ద డబ్బులు లేకుంటే అందాల పోటీలకు డబ్బులు ఎలా వచ్చాయి, వందల ఎకరాల భూములు ఉన్నవారికి రుణమాఫీ చేయడానికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయి అని ప్రశ్నించారు, నిరుపేదలైన పెన్షన్ దారులకు ఆశ చూపి హామీని దాటవేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదని అన్నారు, కార్యక్రమంలో గుడిసె రవి, బెజ్జంకి రవి, ముప్పారపు నేరెళ్ల బుజ్జక్క మునుగురి అజయ్ తో పాటు పెన్షన్ దారులు పాల్గొన్నారు,

# రాంపూర్ లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త

కంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదిన పురస్కరించుకొని చేపట్టిన టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా సోమవారం మల్యాల మండలం రాంపూర్ లోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థి, విద్యార్థినిలకు సైకిలను ఉచితంగా అందజేశారు, కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం,, గంగరాజ్ఞ అనిల్ ,హరీష్, రఘు ,రాజశేఖర్, ఆనందం తో పాటు పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# యూరియాను ఎక్కువ మోతాదులో వాడితే ప్రయోజనం ఉండదు

## యూరియా కోసం రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

### జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

మల్యాల, ప్రభాతవార్త

యూరియా కోసం రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అవసరం మేరకు ప్రతి మండలానికి యూరియా రైతులకు అందజేయడం జరుగుతుందని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు, సోమవారం ఆయన మల్యాల మండల కేంద్రంలోని సహకార సంఘం లో రైతుల కు యూరియా పంపిణీ తీరు ను పరిశీలించారు, రైతులు అవసరం



మీద యూరియాను వాడడం మంచిదని అధిక మోతాదులో వాడితే ప్రయోజనం ఉండదని ఈ సందర్భంగా ఆయన సూచించారు, రైతులకు అందజేస్తున్న యూరియాను ఈ పాస్ పద్ధతిలోనే అందజేయాలని సూచించారు అంతేకాకుండా, అవకాశం ఉన్న రైతులు నానో యూరియాను పిచికారి చేయడం వల్ల మంచి దిగుబడులు పొందవచ్చునని కేవలం వరి పంటకే కాకుండా, మిగతా పంటలు పత్తి ,మామిడి ,కూరగాయలకు మొదలైన పంటలకు అన్నిటికీ కూడా నిరభ్యంతరంగా నానో యూరియాను పిచికారి చేయవచ్చునని వివరించారు,కాగా, సోమవారం రోజు మల్యాల సహకార సంఘానికి 15 మెట్రిక్ టన్నులు తక్కలపల్లి సంఘానికి 15 మెట్రిక్ టన్నులు యూరియాను అందించడం జరిగిందన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ , సింగిల్ విండో సీఈఓ శ్రీనివాస పాల్గొన్నారు,

# రామకోటి రాయడానికి పుస్తకాల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని హనుమాన్ ఆలయంలో రామకోటి రాయడానికి భక్తులకు పుస్తకాలను సోమవారం అందజేశారు ఈ మేరకు కరీంనగర్ లోని



గణేష్ నగర్ లోని నీలకంఠ భజన మండలి గౌరవ అధ్యక్షులు గుర్రెపల్లి రమాదేవి ఆంజనేయులు పంజాల సంధ్య శ్రీధర్ గౌడ్ చొప్పదండిలోని హనుమాన్ భజన మండలి భక్తుడు చీకట లచ్చయ్య జనసేన సభ్యుల ఆధ్వర్యంలో రామకోటి రాయడానికి పుస్తకాలను పంపిణీ చేశారు రామకోటి రాయడం వలన మంచి జరుగుతుందని కాంక్షి ఒచారు భక్తులు ఎవరైనా రామకోటి రాయాలనుకుంటే చరవాణి 9848073625,9848717232 నంబర్లను సంప్రదించాలని కోరారు

# ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు ఆత్మహత్య

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన హోంగార్డు ముద్దసాని కనకయ్య ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అప్పులు కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు ఈ మేరకు ముద్దసాని కనకయ్య కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డుగా విధులను నిర్వర్తిస్తున్నారు ఆదివారం రాత్రి పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తము జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందారని తెలిపారు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

చొప్పదండి వార్త

# సి ఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

చొప్పదండి ప్రభాతవార్త,

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, చొప్పదండి పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో



ఆయన కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అండర్ ట్రయల్ కేసుల రికార్డులు, కమిషనరేట్ కంప్లైంట్ సెల్ ద్వారా అందిన ఫిర్యాదుల రిజిస్టర్, నెలవారీ క్రైమ్ రిపోర్టు రిజిస్టర్లను సీపీ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న కేసులపై చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్‌ను అడిగి తెలుసుకున్నారు. కేసుల పెండింగ్‌కు గల కారణాలను విచారించి, వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సీపీ సూచించారు.

# ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలోని ప్రధాన వీధులలో ఐమాక్స్ లైట్లు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు ఈ మేరకు ఇరవై ఒక్క లక్ష నిధులతో ఏర్పాటు చేసిన లైట్లు సోమవారం సాయంత్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిపట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందుఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిపెరుమండ్ల గంగయ్య, జిల్లా అధికార ప్రతినిధికొట్టే అశోక్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు, పురం రాజేశం, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంబోజి సునీల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, మునిగళ్ళసుధాకర్,గుర్రం సత్యనారాయణ రెడ్డి సంబోజి నైబయ్య , కడారి గంగరాజు, సంబోజి నరసయ్య, కడారి శంకర్, సంబోజి ఉదయ, బత్తిని రవి తదితరులు పాల్గొన్నారు



# నవ్వులతో మానసిక పరివర్తనజబర్దస్తీ గుర్తింపునిచ్చింది నటుడు నవీన్ కుమార్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,

నవ్వడం వలన మనుషులో మానసిక పరివర్తన పరిపక్వత చెందుతుందని జబర్దస్తీ నటుడు నవీన్ కుమార్ అన్నారు ఈ మేరకు ఆయన నగరంలోని మీనాక్షి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించి ప్రధాన వైద్యులు క్రిటికల్ కేర్ డాక్టర్ రవికుమార్ తో కలిసి మాట్లాడారు నవ్వించడం



ఒక కల అని అన్నారు తమ స్క్రిప్ట్ ల వల్ల నటన వల్ల ఎందరో నవ్వుతూ ఆనందిస్తున్నారని అన్నారు జబర్దస్త్ సినిమా రంగంలో మంచి గుర్తింపును ఇచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సదానందం డాక్టర్ పవన్ కుమార్ ఆసుపత్రి ఇన్చార్జి ఎడ్ల కిషోర్ డ్యాన్స్ మాస్టర్ కృష్ణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# దర్గా తీయకుండా హిందూ దేవత విగ్రహాలను తీస్తే ఊరుకోం

– బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్గా తీయకుండా హిందూ దేవత విగ్రహాలను తీస్తే ఊరుకోమని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తరువాత ఏ రోజూ ఆలయాన్ని మూసివేస్తారనే దానిపై స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ఒక వేళ అభివృద్ధిలో భాగంగా రాజన్న ఆలయాన్ని ఎప్పుడు మూసివేస్తారు... ఎన్ని రోజుల వరకు మూసివేస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధికి బిజెపి అడ్డు చెప్పదని అన్నారు.

# విద్యార్థి దశ నుంచే ఓటు హక్కు ప్రాధాన్యత తెలుసుకోవాలి

పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థి దశ నుండే ఓటు హక్కు ఓటు ప్రాధాన్యత అవగాహన కలిగి ఉండాలని మోడల్ స్కూల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గత 15 రోజుల క్రితం మాక్ పోలింగ్ నిర్వహించగా పాఠశాల హెడ్ గర్ల్ గా మండల కేంద్రానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపుకు చెందిన మాసూరి మృణాలిత, హెడ్ బాయి గా పి.సాగర్ ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి గ్రూప్ చెందిన వీరు ఎన్నికల్లో గెలుపొందారు. వీరికి సోమవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన హెడ్ గర్ల్ గా మృణాళిత, హెడ్ బాయి గా సాగర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పెంచి హామీ నిలబెట్టుకోవాలి

అడ్డగూడూరు, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి హామీ నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు అన్నారు. ఎమ్మార్పీఎస్ పిలుపుమేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి, వృద్ధులతో కలిసి సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టే రెండేళ్లు గడుస్తున్నా పెన్షన్లు పెంచలేదన్నారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులకు రూ.4 పెన్షన్ అందించి వారిని ఆదుకోవాలన్నారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు బాలెంల నరేష్, రవి, బాలెంల పరశురాములు, విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పనుమటి సైదులు, చిన్నపాక వెంకటయ్య, వృద్ధులు తీపిరెడ్డి సోమిరెడ్డి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలతో ప్రయాణీకుల ఇక్కట్లు

వలిగొండ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

మోకాల లోతు గుంతలతో పూర్తిగా పాడైపోయి చెరువును తలపిస్తున్న గోకారంనేలపట్ల బి టి రోడ్డుకు వెంటనే మరమత్తులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, గ్రామశాఖ కార్యదర్శి కవిడే సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలలోని గోకారం గ్రామంలో గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకారం గ్రామం నుండి రోజు వారీగా హైదరాబాద్ వెళ్లడానికి, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వెళ్లడానికి, రెవిన్యూ డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి ఇదే ప్రధానమైన రోడ్డు కావడం వలన వందలాది మంది ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆర్ అండ్ బి రోడ్డు కు ఇప్పటికీ ఎలాంటి మరమత్తు చేపట్టలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంత మండలం కాబట్టి వర్షా కాలంలో పాడైపోయిన రోడ్ల అన్నింటిని మరమత్తులు చేపట్టాలని లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రజాహగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సిరిపంగి శ్రీరాములు, దేశపాక బాబు, నారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికి జీవిత కైదు..

ప్రభాతవార్త, వెల్గటూర్ 15:

పాత గొడవల నేపథ్యంలో మల్లేశం అనే వ్యక్తిని హత్య చేసిన ఇద్దరు వ్యక్తులు లక్ష్మీనారాయణ, విజయలకు జీవిత ఖైదుతో పాటుగా, 7 వేల జరిమానా విధిస్తున్నట్లు జిల్లా శేషన్ జడ్జ్ నారాయణ స్పష్టం చేశారు. కాగా కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి వెల్గటూర్ మండలంలోని ఎండపల్లి గ్రామానికి చెందిన అంకం మల్లేశం ,రాజేశంలు ఇద్దరు మామ అల్లుల్లు. కాగా అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణతో కొద్దిరోజులుగా గొడవలు ఉండేవి. ఈ క్రమంలో రాజేశం అత్తమ్మ అయిన సరస్వతిని లక్ష్మీనారాయణ కొట్టాడు. దీనితో లక్ష్మీనారాయణ పై వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. కాగా అంక మల్లేశం వల్లే ఈ కేసు తన పై నమోదు కావడం జరిగిందని లక్ష్మీనారాయణ తరచూ రాజేశం మరియు అతని మామ అయన మల్లేశంను తిట్టేవాడు. 2016, సెప్టెంబర్ 20 సాయంత్రం 6 గంటల సమయంలో మల్లేశం ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో లక్ష్మీనారాయణ అతని భార్య విజయ నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో విజయ మల్లేశం కళ్ళలో కారం పొడి చల్లగా, లక్షి నారాయణ గొడ్డలితో మల్లేశం తలపై బాధడు. దీనితో మల్లేశం తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా అక్కడి స్థానికులు మల్లేషను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. గొడవను ఆపడానికి అక్కడికి వెళ్లిన రాజేశం పైన కూడా నారాయణ దాడి చేసి గాయపరచాడు. మృతుడి కూతురు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వెంకటేశ్వరావు నారాయణ, విజయల పై కేసు నమోదు చేశాడు. పెద్దపల్లి సిఐ ఎడ్ల మహేష్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితులను కోర్టు లో హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో సాక్షులను విచారించిన జిల్లా శేషన్ జడ్జ్ నారాయణ నిందితులకు జీవిత ఖైదు తో పాటుగా, ఒక్కొక్కరికి రూ. 7 వేల జరిమానా విధిస్తూ ఈరోజు తీర్పును వెలువరించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని అన్నారు. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్.ఐ వెంకటేశ్వర రావు, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ మరియు కానిస్టేబుల్ రాజు, కిరణ్ కుమార్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ ప్రజలు ఇండ్లపై జాతీయ జెండాను ఎగరేయాలి

మాజీ ఎమ్మెల్యే, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మిడి నర్సింహారెడ్డి పిలుపు.

బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు తమ తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మిడి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 అనేది ఒక తేదీ కాదని తెలంగాణ కు నిజమైన స్వతంత్రం సిద్ధించిన రోజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన తెలిపారు. పరాయి ఆధిపత్య శక్తులను ఖండించే క్రమంలో కొందరు రాజకీయ నాయకులు సెప్టెంబర్ 17 ను రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారని పేర్కొ న్నారు. ఒకరిని ఖండించడంకోసం మం ొకరిని ఎత్తుకోవడం చేస్తున్నారన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణ ప్రజలకు సెప్టెంబరు 17 ఒక ప్రత్యేకమైన రోజని, తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఆ రోజును విద్రోహ దినమని కొందరు, విలీనదినమని మరికొందరు వాదిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఈ అవకాశవాద రాజకీయ నాయకులు ఒక మౌలిక అంశాన్ని విస్మరిస్తున్నారు. పార్టీలు, వారి రాజకీయ సిద్ధాంతాలు, వాదోపవాదాలతో నిమిత్తం లేకుండా ఆరోజు తెలంగాణ ప్రజలు సంబరాలు జరుపుకున్నారని గుర్తు చేశారు. భూస్వామ్య, రాచరిక ప్రభువు ప్రజాస్వామిక ప్రభువు ఎలా అవుతాడో ఈ రాజకీయ నాయకులు చెప్పాలనిడిమాండ్ చేశారు. నిజాం హైదరాబాద్‌లో నిర్మించిన మహాసౌధాలు, విశ్వవిద్యాలయాలు ఎస్టాబ్లిష్‌మెంట్ కోసమే, సామాన్య జనంకోసం కాదన్నారు. అలాగే చెరువులు తవ్వించి, ప్రాజెక్టులు కట్టించినా అంతిమంగా అవి నైజాం, ఆయన తాబేదార్లకే ఉపయోపడ్డాయని తెలిపారు. తెలంగాణలో నిజాం పాలనలో ఉన్నది పచ్చి భూస్వామ్య సమాజం. అత్యంత హేయమైన వెట్టిచాకిరీ, దాస్యం, దోపిడీ, అప్రజాస్వామిక ధోరణులకు తెలంగాణ వేదికైందని అన్నారు. తెలంగాణ ప్రజలు బలయ్యారు. పటేల్, పట్వారీ, భూస్వామి ఏది చెప్పితే అదే చచేసుకున్నప్పుడు తెలంగాణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయిని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం ప్రతీకలను పునరుద్ధరించేందుకు కృషిచేస్తామని చెప్తున్న పాలకులు, రాజకీయ నాయకులు రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చిన సెప్టెంబర్17వ రోజును ఎలా విస్మరిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 15న తెలంగాణ కు స్వాతంత్రం రాలేదని, తెలంగాణకు స్వాతంత్ర్యం సెప్టెంబరు 17న వచ్చింది అనే నిజాన్ని నేటి పాలకులుందని కొమ్మిడి నర్సింహారెడ్డి తన ప్రకటన లో పేర్కొన్నారు.

# వేములవాడ వార్త



# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంజనీర్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొని ఇంజనీరింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు

వేములవాడ, ప్రభాతవార్త.



కరీంనగర్ రేకుర్తిలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వేములవాడ ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు సత్తాచాటారు. ఈ పోటీల్లో మొత్తం 60 మంది క్రీడాకారులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. మొత్తం 25బంగారు, 18వెండి, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. స్పారింగ్ విభాగంలో ఉప్పల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్‌ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ ఇన్‌స్ట్రక్టర్స్ ఎం.తిరుపతి, అర్జున్‌సింగ్, సిహెచ్.సూర్య జయచంద్ర తదితరులున్నారు.

# భక్తులపై హిజ్రాల దాడి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లో రోజురోజుకు హిజ్రాల తీరు మితిమీరిపోతుంది. అడగ్గానే డబ్బులు ఇవ్వలేదని భక్తులను కొట్టిన వైనం సోమవారం చోటు చేసుకుంది. గత కొంత కాలంగా డబ్బుల కోసం భక్తులను డిమాండ్ చేస్తున్న హిజ్రాలు ఇవ్వకపోతే దాడులకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఉన్నాయి. ఓ వైపు బిచ్చగాళ్లు.. మరోవైపు హిజ్రాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# విద్యా రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.

విద్యా రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆరోపించారు. విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం చెల్లించకపోవడంతో సుమారు 3లక్షల మంది విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలేజీలకు ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో పై చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఏనాడూ కూడా కాలేజీలకు ఒక్క రూపాయి కూడా బకాయిలు లేకుండా ఇచ్చామని, కాంగ్రెస్ నాయకులు మాటలే తప్పా, పనుల్లో చేతుల్లో లేవని, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను సైతం అరిగోస పెడుతుందన్నారు. వెంటనే ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**ఢిల్లీ డిఫెన్స్ అకాడమి చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి**

**కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):**

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 69వ జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ,ఖోఖో పోటీలు రేకుర్తిలోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమి జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభోత్సవ వేడుకలు సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కళాశాల చైర్మెన్ కొత్త సతీష్‌రెడ్డి మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే బాధ్యత విద్యాసంస్థలు తీసుకోవాలన్నారు. యువతలో క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక వికాసంతో పాటు మానసిక వికాసం కూడా వృద్ధి చెంది వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరనీ స్పష్టం చేశారు.ఢిల్లీ డిఫెన్స్ అకాడమి విద్యార్థులకు ప్రతిరోజు తరగతి బోధనతో పాటు ఉదయం 2గంటల పాటు శారీరక శిక్షణ తరగతులు, సాయంకాలం ఒక గంట క్రీడలు జరుగుతాయని తెలిపారు.మూడు రోజుల పాటుజరిగే క్రీడోత్సవాలలో పాల్గొనే క్రీడాకారులకు,క్రీడా దుస్తులు, ట్రోఫీలు, భోజనవసతి అందిస్తున్నామని వివరించారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి గంగాధర్ క్రీడాకారులనుద్దేశించి మట్లాడుతూ



క్రీడా నిర్వాహకులు క్రీడలను నిష్పక్షపాతంగా నిర్వహించలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమదృష్టితో స్వీకరించి వారి క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఒలింపిక్ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని, మానసిక దృఢత్వాన్ని పెంచడమేకాకుండా,సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయన్నారు. ఒత్తిడిని తగ్గిస్తాయి, నిర్ణయాలు తీసుకోవడం నేర్పిస్తాయి,ఏకాగ్రతను పెంచుతాయి,మానసిక స్థితిని మెరుగుపరుస్తూ వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొట్టె చంద్రశేఖర్,జిల్లా యువజన క్రీడాధికారి శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ఒలింపిక్ సంఘ సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి,ఎస్జీఎఫ్ఐ జిల్లా సెక్రటరీ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలి

**తహశీల్దార్‌కు వినతి**

**ముత్తారం, (ప్రభాతవార్త):**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లను పెంచాలని ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డికి ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్,ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు చందు మాదిగ, ఎంఆర్‌పిఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు కాసిపేట మధునయ్య మాదిగ మాట్లాడారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగులకు, వితంతువులకు,వృద్ధులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు హామీలను అమలు చేయలేదని అన్నారు.వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లను వెంటనే పెంచాల ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకులు గుంజ రవి,ఎర్రం రవి,పందుల రమేష్, వితంతువులు, వృద్ధులు ఓదాము, రామిళ్ల రాజయ్య, ఇనుముల రాజయ్య,వడ్లకొండ పిరయ్య,ఉప్పాలి,ఇనుముల పోచం,శాలిగంటి రాజేశం, కొరమ్మ,మల్లమ్మ,నిర్మల తదితరులు ఉన్నారు.

## నల్ల బ్రదర్స్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్, (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని మద్దికుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్ల ఎల్లారెడ్డి ఇటీవల మృతి చెందాడు. మాజీ సర్పంచ్ కుమారులైన మానకొండూర్ సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, మండల నాయకుడు నల్ల బాపు రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి సాను భూతి తెలిపారు. ముందుగా ఎల్లారెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే పచ్చునూర్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ మల్ల గల నాగేష్ తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్,మండల నాయకులు శాత రాజు యాదగిరి,అడప శ్రీనివాస్,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ముత్తారం, (ప్రభాతవార్త):**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్లో నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సన్మానించి, సత్కరించడం జరుగుతుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## విధుల్లో చేరిన ఇద్దరు నూతన ఎఎస్ఐలు

**ముత్తారం, (ప్రభాతవార్త):**



ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు ఎఎస్ఐలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నూతనంగా పదోన్నతి పొందిన ఎఎస్ఐలు సత్తయ్య, రామారావు రామగుండం కమిషనరేట్ నుంచి ముత్తారం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు వారు విధుల్లో చేరి, బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మధునయ్యతోపాటు పోలీస్ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## భారీ ఇసుక డంపు స్వాధీనం

**తిమ్మాపూర్, (ప్రభాతవార్త):**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎల్ యం డీ ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ సంయుక్తంగా కలిసిఇసుక డంపుల మీద రైడ్ చేసి 80 ట్రాక్టర్ ఇసుక ట్రిప్పులను స్వాధీన పరుచుకుని తిమ్మాపూర్ తహసీల్దార్ కు హ్యాండోవర్ చేసినట్లుగా ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## పల్లె మీది బస్టాండ్ వద్ద మురికి నీరు

**వెదజల్లుతున్న దుర్వాసన.. పట్టించుకోని అధికారులు.**

**మానకొండూర్, (ప్రభాతవార్త):**



మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి అయిన పల్లె మీద బస్టాండ్ చౌరస్తాలో మురికినీరుతో దుర్వాసన వెదజల్లుతున్న సంబంధిత గ్రామ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.పల్లె మీదు బస్టాండ్ మీదుగా రోజు వందలాదిమంది రాకపోకలు కొనసాగుతుంటాయి.పల్లె మీదు బస్టాండ్ చౌరస్తాలో వరంగల్ వైపు వెళ్లే బస్సుల్లో ప్రయాణికులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ఆ మురికి నీళ్ల నుండే వెళ్లవలసి వస్తుందన్నారు. ఇటీవల కురుస్తు న్న వర్షాలకు రహదారి పక్కనే ఉన్న గుంతల్లో నీరు చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా గ్రామ అధికారులు స్పందించి గుంతల్లో మట్టిపోసి చదును చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# మంథని వార్త

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన మంథని విద్యార్థులు

**మంథని ,(ప్రభాతవార్త):**




మంథని పట్టణానికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో ప్రతిభ చాటినట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలే కరీంనగర్ సాయి మహాలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన కరాటే పోటీల్లో కటా,కుమితి విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి స్వర్ణం,రజతం, కాంస్యం పతకాలు సాధించారు.మనస్వి,రిషి,శివ సాకేత్,సహస్ర స్వర్ణ పత కాలు సాధించగా,మనోజ్ఞ, సహస్ర రజత పతకాలు, ఇక్రా, నిహారిక, సహస్ర, నిషిత్ కాంస్యం పతకాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను జపాన్ షిటోరియా కరాటే ఇంటర్నేషనల్ ఇండియా అధ్యక్షుడు భరత్ శర్మ, తెలంగాణ అధ్యక్షుడు పాలకుర్తి పాపయ్య,కార్యనిర్వాహన అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, సలహాదారులు శివాని, రాకేష్, శివ గణేష్, హాసిని, విష్ణు, హర్షవర్ధన్, శ్రీరామ్, తేజ, శ్రీరాములు అభినందించారు.

## రెడ్డిసంఘం గౌరవ అధ్యక్షునిగా ఎంఎస్ రెడ్డి

**మంథని,(ప్రభాతవార్త):**



మంథని రెడ్డిసంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎం ఎస్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ముస్కుల సురేందర్‌రెడ్డి ఎన్నికకాగా గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెస్ రెడ్డిని ఎన్నుకున్నారు. వీరి నియామకం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు.

## పెన్షన్ పెంచాలని తహసిల్దార్ కు వినతి

**మంథని,(ప్రభాతవార్త):**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చినహామీ మేరకు వృద్ధుల కు,వితంతువులకు, వికలాంగులకు కండరాల క్షీణత వారికి పెన్షన్ పెంచి ఇవ్వాలని సోమవారం మంథని తాసిల్దార్ కుమారస్వామి కి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు నరిగే మల్లేశ్వరి, మండల అధ్యక్షులు కలువల స్వాతి, కదారి శ్రావణ్, జాడ దేవేందర్, గాజుల ప్రశాంత్, బెల్లంకొండ శ్రీకాంత్ లఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా వృద్ధులకు, వితంతువులకు రూ.2000 నుండిరూ .4 వేలు, వికలాంగులకు రూ.4000 నుండిరూ.6000 వేలు, కండరాల హీనతవారికి పదిహేను వేల రూపాయ లు పెంచి ఇవ్వాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.అధికారులు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్ దారులకు అండగా నిలవాలని వారు కోరారు.

## పెన్షన్ల పెంపుపై తహశీల్దార్ కు వినతి పత్రం,

ఎండపల్లి, ప్రభాతవార్త,

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపు పై స్పష్టమైన ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో వీ హెచ్ పి ఎస్ దివ్యాంగుల సంఘాల నేతల సమక్షంలో ఎండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అందుబాటులో లేకపోవడం వలన ఆర్ఐ అన్వేష్ కి వినతిపత్రం అందజేశారు,అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణ లో చేయూత ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులను ప్రభుత్వం మోసం చేసిందని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచుతామని,తీరా ఇప్పుడు ఆ హామీని విస్మరించిందన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని పాత పెన్షన్లు పెంచడం లేదని ఆరోపించారు, ఇప్పటికైనా పెన్షన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేయాలని, పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని



కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, విహెచ్పిఎస్ వెల్గటూర్ మండల అధ్యక్షులు కోసిగంటి విజయ్ మండల ఇన్చార్జ్ నైనాల కొమురయ్య ఎండపల్లి విహెచ్పిఎస్ ఉపాధ్యాయులు వరదవెల్లి సత్తయ్య కొండాపూర్ విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాయమల్లు ఎమ్మార్పీఎస్ కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సుంకే తిరుపతి ఎమ్మార్పీఎస్ నాయకులు సాగర్ ,నవీన్,అలాగే ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ గుప్తా ,మహిళలు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్ల ధర్నా.

ధర్మపురి, ప్రభాతవార్త.

ప్రభుత్వం తమ సమస్యల్ని పరిష్కరిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ, ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ,పీఎం,శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని, విద్యా బోధన బాధ్యత అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని, ఒకే ఆన్లైన్ ఆప్ ఉండే విధంగా నిర్ణయించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన అంగన్వాడి టీచర్లకు రూ.18 వేలు వేతనం చెల్లించాలని కోరారు.పదవి విరమణ పొందిన అంగన్వాడీ టీచర్లకు షరతులు లేకుండా ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని, బి ఎల్ వో డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రాన్ని అందించారు. వీరికి సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలుపుతూ, ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీకాంత్,, అంగన్వాడి యూనియన్ నాయకులు రజిత, జయప్రద,స్వప్న, మణెమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి మాత సంఘ భవనంలో సామూహిక విశ్వకర్మ వ్రతం

గొల్లపెల్లి, ప్రభాతవార్త :

విశ్వకర్మ బ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం గాయత్రి మాత (విశ్వబ్రాహ్మణ) సంఘ భవనంలో విశ్వబ్రాహ్మణ పురోహితులచే సామూహిక విశ్వకర్మ వ్రతం నిర్వహించారు. సోమవారం త్వష్ట బ్రహ్మ పూజ మంటప పూజల అనంతరం సామూహిక విశ్వకర్మ వ్రనత నిర్వహించారు . కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో తరలివచ్చి కుటుంబ సమేతంగా సామూహిక వ్రతంలో కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు . అనంతరం భక్తులకు విశ్వకర్మ సూక్తంతో మహదాశిర్వచనం చేసి తీర్థప్రసాదాలు,మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పురోహితులు గుగ్గిళ్ళ పురుషోత్తమాచార్యులు, శ్రీ పెల్లి బ్రహ్మాచార్యులు, ఎద్దులాపురం భాస్కరాచార్యులు, రేవెల్లి తిరుపతి ఆచార్యులు, కట్ట సత్యనారాయణ ఆచార్యులు, కొత్తపెల్లి తిరుపతి ఆచార్యులు



మరియు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కిషన్, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు పోలకల రాజ గణేష్, దేవరకొండ కర్ణాకర్, యూత్ అధ్యక్షులు తిప్పర్తి రాజకుమార్, సంఘ,యువజన సభ్యులు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నంచర్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం సి చైర్మన్ రాములు గౌడ్, పంచాయతీ సెక్రెటరీ నవీన్ కుమార్, ప్రత్యేక అధికారి శంషార్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంటాల అంజయ్య, శ్యాంసుందర్ రెడ్డి, బాబు, రాకేష్, సూర అంజి, తదితరులు పాల్గొన్నారు



## పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

గొల్లపల్లి, ప్రభాతవార్త :

వికలాంగులు, వృద్ధులు, బీడీ కార్మికుల పింఛన్లు పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు వృద్ధులు, వికలాంగులు, బీడీ కార్మికులతో ర్యాలీగా తరలివచ్చి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ ఐ అనూష కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్,మండ ఉపాధ్యక్షులు బాలే తిరుపతి, చిర్ర మల్లేష్, అధికార ప్రతినిధి మ్యాక స్వామి, మారంపల్లి మల్లయ్య, అర్జున్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# ధర్మపురి వార్త

## బహుజన బతుకమ్మ పాట రిలీజ్ కు వెళ్ళిన జిల్లా వాసులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజా గాయకురాలు విమలక్క సారథ్యంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బహుజన బతుకమ్మ 2025 పాటను ఆదివారం హైదరాబాదులో ఆవిష్కరించారు. పాట ఆవిష్కరణకు ప్రజా గాయకురాలు విమలక్క ఆహ్వానించగా జగిత్యాల జిల్లా నుండి సింగర్ మల్లిక్ తేజ, గొల్లపల్లి మాజీ సర్పంచ్ కచ్చు లక్ష్మి ్మ కొమురయ్య లు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన బతుకమ్మ పేరుతో ప్రజా గాయకురాలు విమలక్క గత 15 సంవత్సరాలుగా మారుమూల పల్లెలకు వెళ్లి బతుకమ్మ పండుగను బహుజనుల సమక్షంలో నిర్వహిస్తూ బతుకమ్మ పండుగను విశిష్టతను తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారని అన్నారు.

## బలరాముకృష్ణుడి దేవాలయంలో అభిషేకం.

ధర్మపురి,ప్రభాతవార్త.

వైష్ణవ శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో గల శ్రీ బలరామకృష్ణుడి దేవాలయంలో సోమవారం అర్చకులు, వేద పండితులు స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.సాయంత్రం వేళలో స్వామివారికి షోడశోపచార పూజ ,అష్టోత్తర శతనామ పూజ, కృష్ణాష్టకస్తోత్ర పారాయణం, విష్ణు సూక్తములతో అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ , పాలక మండలి సభ్యులు మహేందర్, గణేష్, రవీందర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు, వృద్ధులకు చెల్లించే పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ ధర్నా.



ధర్మపురి,ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వృద్ధులకు, చేయూత పెన్షన్ లబ్ధిదారులకు వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ,వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తూ అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ. 6 వేలు , చేయూత పెన్షన్ లబ్ధిదారులకు రూ. 4 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కండరాల క్షీ ణత బాధితులకు రూ.15 వేలు పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ సుమన్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చందోలి శ్రీనివాస్, పులి ప్రణీత్, పారిపెల్లి రాజ మల్లయ్య, రాయిల్ల రవికుమార్. ఉపారపు రాయనర్సు,

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 31

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి వచ్చే ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, , వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నూతన పశువైద్యశాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పశు వైద్యశాల నిర్మాణానికి శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని పశు సంపద ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో కలిగిన దేశం భారతదేశమని నేడు దేశంలో పశు సంపద తగ్గి జనాభా పెరుగుదల ఎక్కువ కావడం ఆందోళనకరం అన్నారు పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలోనే నాణ్యమైన పశు వైద్యం అందించేలా ప్రత్యేక వైద్యశాలలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం జరిగిందని పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయనిపశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు రైతు భరోసా రైతు రుణ మాఫీ లో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిన ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఏడి డా.నరేష్ డిప్యూటీ డైరెక్టర్ వేణు గోపాలచారి డా.హిమజ సీనియర్ నాయకులు సదాశివ రావు మాజీ ఏఎంసీ ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు బాలముకుందం నక్కల రవీందర్ రెడ్డి చెరుకు జాన్ గడ్డం నారాయణ రెడ్డి ఎంపీ ఓ రవి బాబు ఎంఈఓ గంగాధర్ ఏ ఈ రాజమల్లయ్య మాజీ ఎంపిటిసి శంకర్ మాజీ సర్పంచ్ లు బోనగిరి నారాయణ అంకం సతీష్ బుర్ర ప్రవీణ్ ప్రకాష్ మల్లారెడ్డి మాజీ ఉప సర్పంచ్ రాజగోపాల్ రావు రవీందర్ రావు గంగనీలయ్య శ్రీకాంత్ శేఖర్ రామ్ కిషన్ శ్రీనివాస్ రావు దామోదర్ రావు వెంకటేశ్వర రావు నాయకులు అధికారులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మహోత్సవం

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

చిన్నారుల మహిళలకు పోషకాహారం పై అవగాహన కల్పించేందుకు ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు సమగ్ర శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించడంతోపాటు చక్కెర ఉప్పు నూనెల వాడకం పరిమితి పై ప్రచార కార్యక్రమాలు జరిపించిన ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రతి సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ప్రాజెక్టుకు రూపాయలు రూ 30 వేలు జిల్లాకు రూ 50 వేల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు వివరించారు. ఖి వోకల్ ఫర్ లోకల్ఖి నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహిస్తామని చిన్న పిల్లలకు మెరుగైన ఆహారపు అలవాట్లు అలవర్చుతామని తెలిపారు. పోషణ మాసం - జిల్లా స్థాయి సమన్వయ సమావేశం కార్యక్రమము కలెక్టరేట్ కార్యాలయంలో సంబందిత అధికాలతో సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని ˇమహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ˇపోషణ అభియాన్ పథకం ద్వారా గ్రామా స్థాయి ,మండల స్థాయి ,జిల్లా స్థాయిలలో పోషణ్ అభియాన్ పై పలు కార్యక్రమాలు చేపడుతున్నారు అందులో ముఖ్యంగాˇ తెలంగాణలోని పౌష్టికాహార లోపాన్ని పిల్లలలో, గర్భిణిలలో, బాలింతలలో నివారించడం మరియు రక్త హినతను ,తగ్గించడం మరియు రక్తహిన తను, డయేరియ, మంచినీరు, పరిశుభ్రత ,పారిశుధ్యం, పౌష్టికాహారం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతున్నది మరియు గ్రామా ప్రజల్లో చేతన్యం కలిగించుటకు ˇజన ఆందోళన్" కార్యక్రమాలను, అవగాహన కార్యక్రమాలను, ఇంటింటికీ అంగాని వాడి కౌన్సిలింగ్ సేవలను చేపట్టడం జరుగుతున్నది. ఇందులో బాగంగానే ప్రతి సంవత్సరం పోషణ మాసం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఐ డి ఓ సి సమావేశ మందిరంలో పోషణ మాసం 2025 అమలు చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి పోషణ సందేశం చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగాలి. పోషణ అభియాన్ ద్వారా సమాజంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలి" అని అన్నారు. 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరగబోయే పోషణ మాసం 2025 లో భాగంగా నిర్వహించబోయే ముఖ్యమైన కార్యక్రమాలు:!!

ఇంటింటికి అంగన్‌వాడీ - పోషణా సంబరాలు.!!

సరైన పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు.!!

గ్రామ, వార్డు స్థాయిలో డేస్ !!

కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్!!

ఈ సీసీ జి డే (పోషణ్ భీ - చదువు భీ).!!

ఎస్ హెచ్ జి సమావేశాల్లో పోషణ అవగాహన.!!

ఏ ఆన్ ఎం ఏడబ్ల్యూటి ఆశల ద్వారా ఇంటి సందర్శనలు.!!

గ్రామ సభల్లో న్యూట్రిషన్, వాష్అంశాల చేర్చడం.!!

పాఠశాల స్థాయి పోషణ ప్రచార కార్యక్రమాలు.

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని విభాగాలు సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ బ్రహ్మోత్సవాల వేడుకలు పురస్కరించుకొని పట్టణంలో గల విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు మూడు రోజుల పాటు జరిగే వేడుకలలో వివిధ రకాలుగా స్వామివారిక ప్రత్యేకపూజలునిర్వహిస్తామని అనంతరం సెప్టెంబర్ 17 రోజున విశ్వకర్మ ఆవిర్భావ రోజున ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల లో ఊరేగించి నిమజ్జనకార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు ఈ



కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, టీ.వీ సత్యం, పట్టణ అధ్యక్షులు సంకోజు వెంకటరమణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు మూగల మారుతి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్, పట్టణ అధ్యక్షులు గుగ్గిల్ల సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నాంపల్లి రామస్వామి ,కుంబోజునారాయణ గాజోజు నిరంజన చారి, కొత్త పెల్లి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:*

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి ఓటర్ జాబితా 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ పర్యవేక్షకులు విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అసమర్థత వల్లే రైతులకు కష్టాలు..

**రాత్రి వేళలో యూరియాను తరలిస్తుందెవరు..?**

**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దర్జాగా బతికిన రైతులు**

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్లే రాష్ట్రంలోని రైతులు యూరియా కోసం కష్టాలు తప్పడం లేదని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగంపై ముందస్తు అవగాహన లేక రైతులకు యూరియా కొరత కష్టాలు వచ్చాయని విమర్శించారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో యూరియా కోసం రైతులు, మహిళలు,క్యూలైన్లో నిలబడ్డ చరిత్ర లేదని,రైతన్నలు దర్జాగా బతికినారన్నారు.మనకొండూర్ నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.తెల్లవారుజామునుండే రైతులు చెప్పులు, చెట్ల కొమ్మలను క్యూ లైన్లో పెట్టి పడిగాపులు కాచినా చివరకు ఒక బస్తా యూరియా దొరకక రైతులు నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యూరియా కోసం లైన్లో నిలబడ్డ రైతులకు ఒక్క బస్తా ఇస్తున్నారని,లైన్ లో నిలబడకున్న కాంగ్రెస్ నాయకునికి యూరియా రాత్రి పూట ఇండ్లకు వచ్చి చేరుతుందన్నారు. యూరియా బ్లాక్ లో బయట అధిక ధరలకు అమ్ముకుంటున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఇటీవల మానకొండూరు మండల కేంద్రంలో నుండి మన గ్రోమోర్ ఎరువుల దుకాణం నుండి 50 యూరియా బస్తాలు రాత్రి వేళ పరకాలకు తరలిస్తున్న వాహనాన్ని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన



విషయం తెలిసిందే. ఇప్పటివరకు మన గ్రోమోర్ పై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.అక్రమ యూరియా తరలింపు వెనక ఉన్నది ముమ్మాటికి కాంగ్రెస్ నేతలు, సంబంధిత అధికారులు ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేకు కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదన్నారు.గ్రామాల్లోకి ఎంత యూరియా వచ్చింది, ఇంకా ఎంత కావాలని వ్యవసాయ అధికారులతో ఏ రోజైన ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్ పెట్టారా అని ప్రశ్నించారు,యూరియా రాత్రికి రాత్రి వందల బస్తాలు బయటకు ఎలా వెళ్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రైతులకు సరిపడా యురియా అందేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మద్దికుంట గ్రామానికి చెందిన సురేష్ అనే యువకుడు ఇసుక లారీ ఢీకొని మృతిచెందితే, ఇప్పటికి ఆ కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే నష్టపరిహారం ఎందుకు అందించలేదన్నారు.రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకుంటే రైతులపక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్,నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, రాచకట్ల రామస్వామి, బోడ రాజశేఖర్, పిండి సందీప్, రాయికంటి కిరణ్, నామాల శ్రీనివాస్, చంద్రమోళి నాయకులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల వృధా నియంత్రణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



జిల్లాలో భూగర్భ జలాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా భూగర్భ జలాల కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో అధికంగా భూగర్భ జలాలను వాడుతున్న గ్రామాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు విధిగా భూగర్భ జల శాఖ నుంచి అనుమతి పొందేలా చూడాలని అన్నారు. అనంతరం భూగర్భ జల అధికారి భూగర్భ జల అంచనాలను, జిఓ 15ను కలెక్టర్, కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ జిల్లా అధికారి లావణ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ వాడకంతో మెరుగైన ఫలితాలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఏఐ టూల్స్ వినియోగంపై సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పశుసంవర్ధక శాఖలో ఏఐ వాడకం వల్ల మెరుగైన రోగ నిర్ధారణ, చికిత్స సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖలో ఏఐ టూల్స్ వినియోగంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఏఐ టూల్స్ వినియోగించి తయారు చేసిన యాప్‌లో పశువుల వివరాలను అప్డేట్ చేయడం ద్వారా ప్రతి పశువుకు సంతాన ఉత్పత్తి అధికంగా కావడానికి చేపట్టాల్సిన చర్యలు, వాటికి సకాలంలో అందించాల్సిన మందుల వివరాలు ఎప్పటికప్పుడు ఏఐ గుర్తు చేస్తుందని అన్నారు. పశువు మొక్క ఏద సకలంలో గుర్తించి కృతిమ గర్భ ధారణ చేసి మేలు రకమైన ఆడ దూడలను ఉత్పత్తి చేయవచ్చు. మరియు గర్భ కోశ వ్యాధులను గుర్తించి పశువులలో వచ్చే గొడ్డు మోతు తనాన్ని నివారించి పశు ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ గా పశుసంవర్ధక శాఖ పరిధిలో క్యాటిల్ హెల్త్ మానిటరింగ్ ఇంటెలిజెన్స్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారులి. క్యాటిల్ సంబంధించి హెల్త్, ఇతర వివరాలను అప్ డేట్ చేస్తూ 9 నెలల కాలంలో ఈ యాప్ ను తయారు చేయడం జరిగిందని అన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో ఏఐ వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని, పాడే రైతులతో చర్చించి మెరుగైన ఫలితాలు సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆరోగ్య వైద్య రేఖ అనే లోగోను ఆవిష్కరించారు. అనంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ్ భాస్కర్, నీర్ సంస్థ సీఈవో జయ శంకర్,డా.రామ్ చందర్, పశు వైద్య అధికారులు, గోపాల మిత్రులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన నిలబడేది ఎఐటియుసి మాత్రమే

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**




కార్మికుల పక్షాన నిలబడేది ఎఐటియుసి మాత్రమేనని ఎఐటియుసి ఏరియా బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్ అన్నారు. సోమవారం కాలనీలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హక్కుల కోసం పోరాడుతూనే సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. పైరవీలకు తావు లేకుండా కార్మికులకు ప్రమోషన్లు ఇప్పించామని, సెక్టార్ 3 పాఠశాలలో సిబిఎస్ఈ సిలబస్‌ను ఏర్పాటు చేయించామని ఇలా ఎన్నో హక్కులను సాధించడమే కాకుండా సమస్యలను పరిష్కరించామని అన్నారు. తమ యూనియన్, నాయకులపై విమర్శలు చేస్తున్న ఇతర యూనియన్ నాయకులు వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమి పనులు చేసారో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ప్రకాష్, కే.రాజారత్నం, అన్నా రావ్, మహేందర్, రవి కుమార్, బుర్ర తిరుపతి, కుమార స్వామి, మదన్ మోహన్, రమేష్, గట్టయ్య, శ్రీనివాస్, సంపత్ రెడ్డి, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణకు పటిష్ట చర్యలు

**డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని సూచించారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఆర్డీఓ పెద్దపల్లి గంగయ్య, పెద్దపల్లి ఎసిపి జి.క్రిష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్ తదితరులున్నారు .

## ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జిఎం రాముడు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సీనియర్ ఇంజనీర్లు సుజన్మహర, రాధాకృష్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రంలో జూలపల్లినందు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం నిర్వహించారు. మొదలైన ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంఈఓ సరస్వతి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూలపల్లి ఎంపీడీవో పద్మజ పాల్గొని సన్మానగ్రహీతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. లచ్చయ్య,నాగరాజు,పద్మ,రాజు, అశోక్ రాజు, శ్రీనివాస్, రేఖ, ప్రవీణ్, అంజయ్య, లక్ష్మయ్య, సంతోష్ కుమార్, రాంప్రసాద్, రాజయ్య, మహేష్, రాజేశం, వరప్రసాద్, అబ్దుల్ కరీం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివాస్

**జూలపల్లి,ప్రభాతవార్త:**



మై భారత్ పెద్దపల్లి శ్రీ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14 పురస్కరించుకొని హిందీ దివాస్ కార్యక్రమం జూలపల్లి మండల్లో మోడల్ స్కూల్ పెద్దాపూర్ నుండి హిందీ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోడల్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్ వి.సరిత మాట్లాడుతూ హిందీ దివాస్ అనేది భారతదేశంలో హిందీ భాషను జరుపుకునేందుకు సెప్టెంబర్ 14న జరుపుకునే ఒక జాతీయ దినోత్సవం,1949లో, భారత రాజ్యాంగ సభ దేవనాగరి లిపిలో హిందీని యూనియన్ అధికారిక భాషగా స్వీకరించింది.ఈ రోజు ఆ చారిత్రాత్మక నిర్ణయాన్ని గుర్తుచేసుకుంటుంది.ఈ రోజున హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను,భారతీయ సంస్కృతిలో దాని స్థానాన్ని ప్రోత్సహించడం,గౌరవించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల హిందీ లెక్చరర్ తిరుపతి మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,ఉపన్యాస పోటీలు నిర్వహించి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి,తృతీయ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కుమార్,తిరుపతి,సునీత,శ్రీలత, యూత్ కార్యదర్శి సిద్ధార్థ,రాహుల్,అనుదీప్,లక్ష్మణ్, రాకేష్,నితిన్ యువకులు పాల్గొన్నారు.